# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారీగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 01 సంచిక : 224, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -09 - డిసెంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## ఫ్రాన్స్ నుంచి వచ్చి : రూ. 50 కోట్లు సంపాదించిన స్టూడెంట్..!!



బెంగుళూరు :రుచికరమైన శాండ్ విచ్ ఫుడ్ చైన్ 'పారిస్ పాణి' ని ఏర్పాటు చేసిన వ్యవస్థాపకుడు నికోలస్ గ్రాసెమీ అనతి కాలంలోనే రూ.50 కోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించాడు. బిజినెస్ స్టడీస్ కోసం ఇండియాకు వచ్చిన ఓ ఫ్రెంచ్ వ్యక్తి బెంగదళూరు ఫుడ్ సీన్‌లో అసాధారణ విజయ గాథను రచించాడు. విద్యార్థి నుంచి ఫుడ్ ఎంటర్ప్రెన్యూర్ గా ఎదిగిన మిగతా..2లో

## రైల్వేలో మహిళా అధికారులు కీలకమైన విభాగాలకు నాయకత్వం



హైదరాబాద్ : దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో మొట్టమొదటిసారిగా నాలుగు కీలక విభాగాలకు మహిళా అధికారులే నాయకత్వం వహిస్తున్నారు. ఈ మహిళా అధికారులు రైల్వే బోర్డు, జోనల్ స్థాయిలో తమ సంబంధిత విభాగాల విజయాలు, పనితీరును తెలియజేస్తూ ఉన్నత స్థాయి సమావేశాలలో మిగతా..2లో

## టార్గెట్ చేస్తామంటూ వార్నింగ్ : ప్రధాని మోడీకి బెదిరింపు మెసేజ్..



న్యూఢిల్లీ : ఏకంగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీని టార్గెట్ చేస్తూ గుర్తు తెలియని దుండగుల నుంచి ముంబై పోలీసులకు శనివారం బెదిరింపు మెసేజ్ వచ్చింది. ముంబై ట్రాఫిక్ పోలీసుల హెల్ప్ లైన్‌కు సంబంధించిన వాట్సాప్ నంబరుకు శనివారం ఉదయం ఈ బెదిరింపు అందింది.

## హైరేంజులో రేట్లు : సంక్రాంతికి పందెం కోళ్లు రెడీ..



- ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాలకు వెరీ స్పెషల్
- ఆన్‌లైన్‌లోనే కోడి పుంజులను చూసి ధరలు
- 400 పందెం కోళ్ల పెంపకం కేంద్రాలు

తూర్పుగోదావరి :ఉమ్మడి గోదావరి జిల్లాల్లో దాదాపు 400 పందెం కోళ్ల పెంపకం కేంద్రాలు ఉన్నాయి.

# విద్యార్థులు :స్మార్ట్ ఫోన్లకు బానిసలు

## లోకేష్ పై చంద్రబాబు గెలుపు..!!



- పేరెంట్స్ పైనే చూసుకోవాల్సిన బాధ్యత
- సైబర్ నేరగాళ్ల చర్యలకు అడ్డుకట్ట వేయాలి
- డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే ప్రారంభం

తస్మాలు
రాకపోతే ఫోన్‌కు మెసేజ్ వచ్చే ఏర్పాటు
విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు ఎక్కువగా బానిసలు అవుతున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. వారిని అలా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పేరెంట్స్ పైనే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఎలక్ట్రానిక్ డివైసెస్‌తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.సైబర్ నేరగాళ్లు చాలా మంది తయారయ్యారని వారి చర్యలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాయమాటలతో స్నేహం పేరుతో జీవితాలు నాశనం చేసే స్థాయికు వారు వచ్చారన్నారు.

బాపట్ల : బాపట్లలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ కార్య క్రమంలో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భ ముగా విద్యార్థుల సమర్థతను పరీక్షిం చారు. బోధన పద్ధతుల పైన ఆరా తీసారు. వారితో ముఖాముఖి సంభా షించిన ముఖ్యమంత్రి పిల్లల జీవిత లక్ష్యాలను తెలుసుకున్నారు. వారికి పలు సూచనలు చేశారు.



వివరాలు 2లో..

## టార్గెట్ టీడీపీ : పోలింగ్ బూత్ వరకు తీసుకొచ్చి ఓట్లు వేయించేది కార్యకర్తలే

### పక్కా ప్లాన్‌తో జగన్.. జిల్లాల పర్యటనతో చర్చటు

విజయవాడ : ఏ పార్టీకైనా జెండా మోసే కార్యకర్తలే బలం. ముఖ్యంగా వైసీపీకి, జగన్‌కు కార్యకర్తల సపోర్ట్ లేకుంటే.. 2019లో ఆ స్థాయిలో విజయం వచ్చేది కాదు. కార్యకర్తల సపోర్ట్ అలాగే ఉంటే.. 2024 ఎన్నికల్లోనూ జగన్ మళ్లీ విజయం సాధించేవారు. కానీ.. జెండా మోసే కార్యకర్త పార్టీకి దూరమయ్యాడు. ఆ ప్రభావం ఎన్నికల ఫలితాలపై పడింది. దీంతో జగన్‌కు అసలు విషయం అర్థమైంది.2019లో జగన్ అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు.

## చిన్నారులతో పవన్ కల్యాణ్

సమస్యల పరిష్కారాలకు దారులు వెతుకుతాం

గ్రంధాలయాలు ఉన్న నేల. చదువుల నేల కడప

## టీచర్లే నిజమైన హీరోలు... వారిని గౌరవించండి..



కడపలో మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీచర్లే నిజమైన హీరోలని.. విద్యార్థులు వారిని గౌరవించాలని సూచించారు.

కడప : పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన, నాణ్యమైన విద్య అందించేందుకు సలహాలు సూచనల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. కడపలోని మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ నిర్వ హించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొననున్నారు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.ఈ సందర్భంగా పవన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్ట్రేషన్‌కు అనుమతించొద్దు...సీఎం



వాహనాలను పొరుగు రాష్ట్రాల్లో కొని ఏపీలో రిజిస్ట్రేషన్లు..

రంగంలోకి రవాణాశాఖ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుల్లో కొత్త కార్లు, బైక్స్, స్కూటర్స్ కొంటున్నారు. అక్కడ తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు.అయితే ఏపీకి తీసుకొచ్చి జీవిత పన్ను చెల్లించి, పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు.

## ఐరాస ఆమోదం: ఏటా డిసెంబరు 21న 'వరల్డ్ మెడిటేషన్ డే'




న్యూఢిల్లీ : ఇక నుంచి ఏటా డిసెంబరు 21వ తేదీన 'ప్రపంచ మెడిటేషన్ దినోత్సవం' నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహించాలంటూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఐరోపా దేశం లిచిటెన్‌స్టీన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.దీనికి భారత్, శ్రీలంక, నేపాల్,మెక్సికో,ఆండోరా,బంగ్లాదేశ్, లగ్జెంబర్గ్,పోర్చుగల్,బల్గేరియా వంటి దేశాలు మద్దతును ప్రకటించాయి. దీనిపై శుక్రవారం ఐరాస జనరల్ అసెంబ్లీలో చర్చించి,ఏకగ్రీవంగా ఆమోదించారు.దీని ప్రకారం..ఇక నుంచి ప్రతి ఏడాది డిసెంబరు 21వ తేదీని వరల్డ్ మెడిటేషన్ డేగా జరుపుకుంటారు.

## తెలంగాణలో శనివారం మధ్యాహ్నం మళ్లీ భూప్రకంపనలు

### రిక్టర్ స్కేల్ పై 3.0 తీవ్రత నమోదు



హైదరాబాద్ : తెలంగాణలో మహబూబ్ నగర్ జిల్లా మళ్లీ భూ ప్రకంపనలు వచ్చాయి.శనివారం మధ్యాహ్నం కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో భూమి కంపించిన విషయం తెలిసిందే. మరోసారి కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూమి కంపించింది .భూ ప్రకంపనలు భూకంప కేంద్రం ఉన్నట్లు శాస్త్రవేత్తులు గుర్తించారు. పలు ప్రాంతాల్లో 3.0 తీవ్రతతో భూమి కంపించింది.తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంపనలు ప్రజలను భయపెడుతున్నాయి. ఈత నెల 4న తెలంగాణలోని ములుగు జిల్లా కేంద్రంగా వచ్చిన భూకంపం...హైదరాబాద్ తో పాటు

## 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం విరమించుకున్న రైతులు



ఢిల్లీ: పంటలకు మద్దతు ధరను చట్టబద్ధం చేయాలని కోరుతూ పంజాబ్ రైతులు తలపెట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం గత కొన్ని రోజులుగా ఉద్రిక్తతలు సృష్టిస్తోంది. కూడా ఢిల్లీ సరిహద్దుల్లో శంభు వద్ద మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ముందుకు చొచ్చుకువస్తున్న రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసులకు, రైతులకు మధ్య జరిగిన తోపులాటలో పలువురు రైతులు గాయపడ్డారు. రైతులను నిలువరించేందుకు పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. రైతులు కూడా కదం తొక్కుతుండడంతో పరిస్థితి ఎటు దారితీస్తుందన్న దానిపై ఆందోళన నెలకొంది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన రైతులు 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం విరమించుకున్నారు. కొందరు రైతులు గాయపడిన నేపథ్యంలో, ముందుకు వెళ్లకపోవడమే మంచిదని రైతు సంఘాల నేతలు నిర్ణయించుకున్నారు.

## రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేసిన హరీశ్ రావు

తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి

విజయోత్సవాలు చేసుకుంటున్న కాంగ్రెస్

చార్జిషీట్లు విడుదల చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ

నేడు చార్జిషీట్ విడుదల చేసి ప్రభుత్వాన్ని ఏకిపారేసిన హరీశ్ రావు



2లో

హైదరాబాద్: తమ ఏడాది పాలనపై ఓవైపు అధికార కాంగ్రెస్ విజయోత్సవాలు జరుపుకుంటుంటే విపక్ష బీఆర్ఎస్, బీజేపీ పక్షాలు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ చార్జిషీట్లు విడుదల చేస్తున్నాయి. తాజాగా, బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు కూడా రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ పాలన రైతుల సంక్షేమానికి రాహుకాలం అని, వ్యవసాయానికి గ్రహణం అని అభివర్ణించారు. అధికారంలోకి రాగానే రుతణమాఫీపై మొదటి సంతకం పెడతానని హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక హామీని నిలుపుకోలేదని ఆరోపించారు. కనిపించిన దేవుడి మీదల్లా ఒట్లు పెట్టి నాలుగు కోట్ల ప్రజలను మోసం చేయగలిగినోడికి... మూడు కోట్ల దేవతలను మోసం చేయడం పెద్ద విషయమా?

## ఫ్రాన్స్ నుంచి వచ్చి : రూ. 50 కోట్లు సంపాదించిన స్టూడెంట్..!!

మొదటి పేజి తరువాయి

ఆయన ప్రయాణం ఇటీవల గ్రోత్ఎక్స్ యూట్యూబ్ వీడియో ద్వారా వెలుగులోకి వచ్చింది.తన కుటుంబ నేపథ్యాన్ని, బిజినెస్ ఐడియాను ఆ గ్రోత్ఎక్స్ యూట్యూబ్ వీడియోలో గ్రాసెమీ వివరించాడు. తాను ఫ్రాన్స్ లోని సాధారణ మధ్య తరగతి నేపథ్యం నుండి వచ్చానని, అక్కడ తన తల్లిదండ్రులు ఇద్దరూ ఉపాధ్యాయులు అని చెప్పారు. తన చిన్నప్పుడు వంటగదిలో తన తల్లికి సహాయపడేవాడినని, అలా తనకు వంట పట్ల అభిరుచి పెరిగిందని నికోలస్ గ్రాసెమీ తెలిపారు. ఆ అభిరుచే చివరకు అతడి వ్యాపార ఐడియాగా మారిందని వివరించాడు.నికోలస్ తన 22వ యేట మాస్టర్స్ డిగ్రీ కోసం ఫ్రాన్స్ నుంచి భారతదేశానికి వచ్చాడు. బ్రెడ్, శాండ్ విచ్ లను జీవితాంతం ఇష్టపడే అతను, తన చిన్ననాటి భోజనంలో శాండ్ విచ్ లు ప్రధానమైనవి అని గుర్తు చేసుకున్నాడు. ఈ అభిరుచి రుచికరమైన శాండ్ విచ్ లను తన బిజినెస్ కు పునాదిగా ఏర్పాటు చేసుకునే విధంగా మారింది. అలా తన బిజినెస్ వెంచర్ 'పారిస్ పాణిని' ప్రారంభమైంది.ఔత్సాహిక ఆహార ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వారి ఉత్పత్తిని నేరుగా ప్రతిబింబించే, వారి టార్గెట్ కస్టమర్లలో ప్రతిధ్వనించే బ్రాండ్ పేరును ఎంచుకోవాలని ఆయన సలహా ఇస్తారు. "మీ బ్రాండ్ పేరు మీరు అందించే దానితో ప్రజలకు తక్షణమే దానితో అనుబంధం ఏర్పడేలా చేయాలి" అని ఆయన చెప్పారు.బిజినెస్ ఎకనమిక్స్ పై కూడా తన ఆలోచనలను గ్రాసెమీ పంచుకున్నారు. "నా బిజినెస్ లో ముడిసరుకుల వ్యయం 28 శాతం, అద్దె 10 శాతం, లేబర్ చార్జెస్ 15 శాతం, అడ్మినిస్ట్రేటివ్ ఛార్జెస్ 10 శాతం, మార్కెటింగ్ ఖర్చులు 5-10 శాతం మధ్య ఉంటాయి. ఇది సుమారు 15 శాతం ప్రాఫిట్ మార్జిన్ ను అందిస్తుంది" అని నికోలస్ తెలిపారు.

## టార్గెట్ చేస్తామంటూ వార్నింగ్ : ప్రధాని మోడీకి బెదిరింపు మెసేజ్..

మొదటి పేజి తరువాయి

ఆ మెసేజ్‌ను పంపిన ఫోన్ నంబరును పోలీసులు ట్రాక్ చేయగా.. దాని లొకేషన్ రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ఉన్నట్లు తేలింది. దీంతో ముంబై పోలీసులు ప్రత్యేక టీమ్‌ను అజ్మీర్‌కు పంపారు. ఈ టీమ్ అజ్మీర్‌కు చేరుకొని.. బెదిరింపు మెసేజ్ పంపిన వారిని గుర్తించి అదుపులోకి తీసుకోనుంది.ఈ బెదిరింపు మెసేజ్‌లో ఇద్దరు పాకిస్తానీ ఐఎస్ఐ గూఢచార ఏజెంట్ల గురించి ప్రస్తావన ఉండటం గమనార్హం. ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకొని ఆ ఇద్దరు ఐఎస్ఐ ఏజెంట్లు బాంబు పేలుళ్లు జరుపుతామని అందులో ఉంది. ఈ బెదిరింపు మెసేజ్ ఆధారంగా ముంబై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల ఆధారంగా అభియోగాలను నమోదు చేశారు. గత కొన్ని నెలల వ్యవధిలో సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్ వంటి సెలబ్రిటీలకు పలుమార్లు ఇదే విధంగా బెదిరింపులు వచ్చాయి. అయిత్తే ఆ బెదిరింపు మెసేజ్‌లు కూడా ముంబై ట్రాఫిక్ పోలీసుల హెల్ప్‌లైన్ వాట్సాప్ నంబరుకే రావడం గమనార్హం.

## హైరేంజులో రేట్లు : సంక్రాంతికి పందెం కోళ్లు రెడీ..

మొదటి పేజి తరువాయి

ఇతర రాష్ట్రాలవారు, విదేశాల్లో ఉన్నవారు ఈ పెంపకం కేంద్రాల వాళ్లకు వీడియో కాల్ చేసి.. ఆన్‌లైన్‌లోనే కోడి పుంజులను చూసి ధరలు మాట్లాడుకుంటారు. అడ్వాన్సు చెల్లించి పుంజులను పందేనికి రెడీ చేయమని చెబుతారు.సంక్రాంతి పండుగ అంటే ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాలకు వెరీ స్పెషల్. అక్కడ జరిగే కోడి పందేల రేంజే వేరు. బాదం, పిస్తాలు తినిపించి మరీ పెంచే కోడిపుంజుల మధ్య జరిగ్తే పొట్లాటలు రసవత్తరంగా ఉంటాయి. ఈక్రమంలో ఔత్సాహికులు పెద్ద మొత్తంలో బెట్టింగులు కడుతుంటారు. సంక్రాంతి టైంలో కేవలం మూడు రోజుల వ్యవధిలో కోడిపందేల పేరుతో వందల కోట్ల రూపాయలు చేతులు మారుతాయట.పందేలలో వినియోగించే కోడి పుంజుల రేట్లు ప్రస్తుతం భారీగా ఉన్నాయి. కోడి పుంజు పోరాడే విధానం, రంగు, ఎత్తు ఆధారంగా రేటు డిసైడ్ అవుతుంది. నెమలి, అబ్రాస్, పింగళ, పర్ల, మైల, డేగ, పచ్చకాకి, కొక్కిరాయి, రసంగి, సీతువ వంటి జాతులకు చెందిన రెండేళ్ల కోడిపుంజులను పందేలకు వాడుతుంటారు. ఒక్కో కోడి పుంజు ధర కనిష్ఠంగా రూ.25 వేల నుంచి మొదలవుతుంది. కొందరైతే మంచి కోడిపుంజును కొనేందుకు లక్షలాది రూపాయలు ఇవ్వడానికి రెడీ అయిపోతుంటారు. ఇప్పటి నుంచి సంక్రాంతి పండుగ దాకా ఏపీలోని గోదావరి జిల్లాల పరిధిలో దాదాపు 8వేలకుపైగా కోడిపుంజుల విక్రయాలు జరుగుతాయని అంచనా. కోడిపుంజుల సేల్స్ విలువ దాదాపు రూ.30 కోట్ల దాకా ఉంటుందని మార్కెట్ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.పందేలకు వాడే కోడిపుంజులకు ఉడకబెట్టిన గుడ్లు, ఉడికించిన మటన్, బాదం, జీడిపప్పు, రాగులు, సజ్జలు వంటి ఫుడ్స్ తినిపిస్తారు. కోడి పుంజులకు కోపం పెరగడానికి అశ్వగంధ పొడిని నీటిలో కలిపి తాగిస్తారు. వాటికి వాతం రాకుండా కస్తూరి మాత్రలు తమలపాకులో చుట్టి తినిపిస్తారు. పందేలకు 90 రోజుల ముందు కోడి పుంజులకు ఇదే తరహాలో పకడ్బందీ ఫుడ్ మెనూను అమలు చేస్తారు. స్నానానికి, తాగేందుకు కేవలం వేడి నీళ్లను అందిస్తారు. వారానికి ఒకసారి నీళ్లలో ఈత కొట్టిస్తారు. వేగంగా తరుముతూ వాటిని పరుగెత్తిస్తారు. ఈవిధంగా ఒక పందెం కోడిని రెడీ చేసేందుకు దాదాపు రూ.33వేల దాకా ఖర్చవుతుందట. ఏపీలోని పలు ఆయిల్‌పాం తోటలు, చెరువు గట్లు, పొలాలు తదితర ప్రాంతాల్లో వీటిని పెంచుతుంటారు.

## టార్గెట్ టీడీపీ : పోలింగ్ బూత్ వరకు తీసుకొచ్చి ఓట్లు వేయించేది కార్యకర్తలే

మొదటి పేజి తరువాయి

ఒక్క మాటలో చెప్పాలంటే ప్రభుత్వాన్నే ప్రజల ఇళ్లకు పంపారనే టాక్ ఉంది. ప్రజలకు మంచి చేస్తే వాళ్లే ఓట్లేసి గెలిపిస్తారని జగన్ బలంగా నమ్మారు. కానీ.. 2024 ఎన్నికల్లో అది జరగలేదు. కనీసం చెప్పుకోదగ్గ స్థాయిలో కూడా సీట్లు రాలేదు. దీంతో అసలు ఏం జరిగిందో తెలియని పరిస్థితుల్లోకి పార్టీ వెళ్లిపోయింది.ఎన్నికల ఫలితాలు, తాజా రాజకీయ పరిస్థితులు, జగన్ జిల్లాల పర్యటనపై 'హిందుస్తాన్ టైమ్స్ తెలుగు' ఏలూరు జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నేతతో మాట్లాడింది. అప్పుడు ఆయన ఆసక్తికర విషయాలు చెప్పారు. 'జగన్ ఎంతసేపూ ప్రజలకు పథకాలు ఇస్తున్నాం.. మంచి చేస్తున్నాం.. వాళ్లే మనకు ఓట్లేసి గెలిపిస్తారు. మన అవసరం ప్రజలకు ఉంది.. అని భావించేవారు. నిజంగా జగన్ ప్రజలకు మంచే చేశారు. కానీ.. ఎన్నికలప్పుడు ఆ ప్రజలను పోలింగ్ బూత్ వరకు తీసుకొచ్చి ఓట్లు వేయించేది కార్యకర్తలే. ఆ విషయాన్ని ఆలస్యంగా గుర్తించాం. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది' అని ఆ నాయకుడు వ్యాఖ్యానించారు.'మాతో జగన్ సమీక్షలు చేసినప్పుడు అనేక విషయాలు చెప్పేవారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించేవారు. కానీ.. నాయకులు కాదు.. పార్టీ కార్యకర్తలు తీసుకెళ్లాలి. ఆ విషయాన్ని ఎవరూ జగన్‌కు చెప్పే ధైర్యం చేయలేదు. లోపం నాయకుల్లో కూడా ఉంది. అన్ని విషయాలు పార్టీ అధినేత చూసుకోవడం కష్టం. ఎవరి నియోజకవర్గాల్లో వారు కార్యకర్తలను కాపాడుకుంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదు. జగన్ కూడా మేమందరం కార్యకర్తలకు అండగానే ఉంటున్నాం అనుకున్నారు. కానీ.. అన్నిచోట్ల అది జరగలేదు. దీంతో కార్యకర్తలు దూరమయ్యారు' ఆ నేత స్పష్టం చేశారు.'పార్టీకి కేడర్ బలం. అందుకే జగన్ మళ్లీ కార్యకర్తలకు దగ్గరయ్యేలా కార్యక్రమాలు చేపట్టబోతున్నారు. లోకల్ లీడర్లపై కార్యకర్తలు కోపంగా ఉన్నా.. జగన్‌ను చూస్తే ఆ కోపం పోతుంది. అటు ఎందరో పార్టీని వీడారు. అయినా కేడర్ అలాగే ఉంది. వారిని కాపాడుకోవాలంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం జగన్ వల్లే అవుతుంది. ఆ విషయాన్ని గ్రహించే జగన్ జిల్లాల పర్యటనకు ప్లాన్ చేశారని అనుకుంటున్నాం. అనేక నియోజకవర్గాల్లో పార్టీ కేడర్ సైలెంట్‌గా ఉంది. జగన్ రంగంలోకి వస్తే.. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుంది' అని వైసీపీ సీనియర్ నేత చెప్పారు.వైసీపీకి ప్రస్తుతం యువరక్తం కావాలని జగన్ భావిస్తున్నట్టు తెలిసింది. అందుకే ఇప్పుడు పార్టీలో ఉన్న యువ నాయకత్వాన్ని ప్రోత్సహించి, కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. మరికొంతమంది మాస్ లీడర్లను కూడా గట్టిగా జనాల్లోకి పంపాలని ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. టీడీపీని ఎదుర్కోవాలంటే సీనియర్ నాయకుల కంటే.. యువ నాయకులే కీలకం అని జగన్ భావిస్తున్నట్టు సమాచారం. అందుకే త్వరలో కొందరికి కీలక పదవులు ఇచ్చే అవకాశం ఉంది. అటు చాలామంది నేతలు తమతమ వారసులను రంగంలోకి దింపుతున్నారు. జగన్ కూడా వారిని ప్రోత్సహించే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తానికి జగన్ రంగంలోకి దిగాక.. జనవరి నుంచి ఏపీ రాజకీయ ముఖచిత్రం మారే అవకాశం కనిపిస్తోంది.

## ఐరాస ఆమోదం: ఏటా డిసెంబరు 21న 'వరల్డ్ మెడిటేషన్ డే'

మొదటి పేజి తరువాయి




డిసెంబరు 21వ తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. భారత సంప్రదాయం ప్రకారం శీతాకాల అయనాంతం అంటే ఉత్తరాయనంలో అడుగుపెట్టే పవిత్రమైన రోజు అది. అటువంటి కీలకమైన తేదీని వరల్డ్ మెడిటేషన్ డేగా గుర్తించడం అనేది గొప్ప విషయమని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ తెలిపారు. వసుధైక కుటుంబం అనే భావనను భారత్ బలంగా విశ్వసిస్తుందని ఆయన చెప్పారు. పదేళ్ల కిందటే ఐరాసలో యోగాపై భారత్ ప్రతిపాదన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వేసవి అయనాంతం అంటే దక్షిణాయంలోకి ప్రవేశించేరోజు జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా 2014లోనే గుర్తించారు. గత దశాబ్దకాలంలో ప్రపంచవ్యాప్తంగా అనేకమంది యోగాను తమ జీవితంలో భాగం చేసుకున్నారు. నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే వారికి మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానం చాలా అవసరం.

## రైల్వేలో మహిళా అధికారులు కీలకమైన విభాగాలకు నాయకత్వం

మొదటి పేజి తరువాయి

క్రమం తప్పకుండా పాల్గొంటారు. రైలు కార్యకలాపాలను మెరుగుపరచడంలో, జోన్ మొత్తం పనితీరును మెరుగుపరచడంలో కీలకమైన సూచలను అందించడం ద్వారా భద్రత అండ్ పనితీరు సమీక్ష సమావేశాలలో కూడా వారు ప్రధాన పాత్రను పోషిస్తున్నారు.దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్(పి.సి.సి.ఏం)గా కె. పద్మజ (ఐ.ఆర్.టి.ఎస్.1991 బ్యాచ్ ) జూలై, 2024లో బాధ్యతలు స్వీకరించారు. కమర్షియల్ డిపార్ట్‌మెంట్ అధిపతిగా, వారు వినియోగదారుల సంతృప్తి, రాబడిని నిర్ధారించే విధంగా ప్రయాణీకుల, సరుకు రవాణా సేవల సమర్థవంతమైన నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు. వాణిజ్య విభాగం ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కె. పద్మజ వంటి ప్రయాణీకుల సేవలైన టికెటింగ్, రిజర్వేషన్లు, కస్టమర్ సహాయం, సరుకు రవాణా కార్యకలాపాలు, స్టేషన్ నిర్వహణ, ప్రకటనలు, నాన్-ఫేర్ రాబడి, మార్కెటింగ్ అండ్ వ్యాపార అభివృద్ధి, ఆదాయ ఉత్పత్తి మొదలైన వాటిని నిర్వహిస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో నవంబర్, 2024 చివరి నాటికి 175 మిలియన్ల ప్రయాణీకులను తీసుకువెళ్లింది. తద్వారా రూ. 3,817 కోట్లు ప్రయాణీకుల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా (నవంబర్ వరకు) స్థూల మూలాధార ఆదాయం రూ. 13,231 కోట్లు సాదించడమైనది.కె. పద్మజ అక్టోబర్, 2024 నుండి దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా కూడా అదనపు బాధ్యతలు స్వీకరించారు. చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా ఆమె రైలు కార్యకలాపాలను ప్లాన్ చేయడంలో, ప్రయాణీకుల, సరకు రవాణా రైళ్ల సురక్షితమైన, సమర్థవంతమైన, సమయపాలనను నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ డిపార్ట్‌మెంట్ రైళ్ల షెడ్యూల్, టైమ్‌టేబులింగ్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, మౌలిక సదుపాయాల కల్పన , రోలింగ్ స్టాక్ అవసరాలను తీర్చడానికి ఇతర విభాగాలతో సమన్వయం చేయడం, రైలు కార్యకలాపాలను



పర్యవేక్షించడం, సమయపాలన పనితీరు మొదలైనవాటిని నిర్వహిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25) నవంబర్ వరకు జోన్ 89.76 మిలియన్ టన్నుల సరకు రవాణాతో 8,776 కోట్ల భారీ ఆదాయాన్ని సాధించింది. ప్రస్తుత సంవత్సరంలో వివిధ పండుగలు, ముఖ్యమైన సందర్భాలలో ప్రయాణికుల సౌకర్యార్థం జోన్ 2,557 ప్రత్యేక రైలు సర్వీసులను కూడా నిర్వహించింది.దక్షిణ మధ్య రైల్వే ఇన్‌స్పెక్టర్ జనరల్- కమ్-ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ (ఐ.జి.-కమ్-పి.సి.ఎస్.సి-గా అరోమా సింగ్ ఠాకూర్ (ఐ.ఆర్.పి.ఎఫ్.ఎస్. 1993 బ్యాచ్) జూలై, 2023లో బాధ్యతలు స్వీకరించారు. ఆమె రైల్వేలో రైలు ప్రయాణికులకు, రైల్వే ఆస్తుల భద్రతకు ప్రాముఖ్యతనిస్తున్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఆర్.పి.ఎఫ్ నేరం, నేరాల దర్యాప్తు, విపత్తు ప్రతిస్పందన, క్రౌడ్ మేనేజ్‌మెంట్, నిఘా అండ్ పర్యవేక్షణ, ప్రయాణీకులకు సహాయం, ముఖ్యంగా అత్యవసర సమయాల్లో స్థానిక అధికారులతో సమన్వయం చేయడం వంటి ప్రధాన బాధ్యతలను నెరవేరుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2024 వేడుకల్లో భాగంగా అరోమా సింగ్ నాయకత్వంలోని ఆర్.పి.ఎఫ్ 'శక్తి' టీమ్‌కు "మహిళల రక్షణ కేటగిరీ" కింద అవార్డు ప్రధానం చేసింది. జోన్‌వ్యాప్తంగా ప్రయాణికుల ప్రాణాలను, రైల్వే ఆస్తులను కాపాడేందుకు ఆపరేషన్ యాత్రి సురక్ష, ఆపరేషన్ అమానత్, ఆపరేషన్ నాన్‌హే ఫరిస్తే, ఆపరేషన్ సతార్క్ వంటి పలు కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడంలో ఆమె కీలక పాత్ర పోషించారు.డాక్టర్ నిర్మల నరసింహన్ (ఐ.ఆర్.ఎచ్.స్-1989 బ్యాచ్.) డిసెంబర్ 2024లో ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. మెడికల్ డిపార్ట్‌మెంట్ ఇన్‌ఛార్జ్‌గా ఆమె ఉద్యోగులు, వారి కుటుంబాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణీకులకు అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే వ్యాప్తంగా మొత్తం 8 ప్రధాన ఆసుపత్రులు ఉన్నాయి. వీటిలో లాలాగూడలో 380 పడకల సెంట్రల్ రైల్వే ఆసుపత్రి, విజయవాడ, గుంతకల్, నాందేడ్ అండ్ గుంటూరులో డివిజనల్ హాస్పిటల్స్, తిరుపతి, రాయనపాడు అండ్ పూర్ణలో సబ్-డివిజనల్ ఆసుపత్రులు ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ ముఖ్య బాధ్యతలలో ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ, ప్రయాణీకులకు అత్యవసర వైద్య సహాయం, పరిశుభ్రత అండ్ పారిశుధ్యం మొదలైనవి ఉన్నాయి. డాక్టర్ నిర్మల.. ఉద్యోగులు, వారి కుటుంబాలు, ప్రయాణీకుల సంక్షేమానికి భరోసా ఇవ్వడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. తద్వారా జోన్ సమర్థవంతమైన, సురక్షితమైన పనితీరుకు గణనీయంగా తోడ్పడుతున్నారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ జోన్‌కు చెందిన చైతన్యవంతమైన మహిళా అధికారులే తొలిసారిగా నాలుగు విభాగాలకు నేతృత్వం వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అధికారుల ప్రావీణ్యానికి, వివిధ రంగాల్లో మహిళలు పెరుగుతున్న శక్తికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. మహిళల భాగస్వామ్యాన్నిమరింత మెరుగుపరిచేందుకు పలు కార్యక్రమాలను చేపట్టి మహిళా సాధికారతను పెంపొందించడంలో దక్షిణ మధ్య రైల్వే ముందంజలో ఉందన్నారు. వివిధ విభాగాలకు ప్రిన్సిపల్ హెడ్‌లుగా ఈ మహిళా అధికారుల పాత్ర మరింత మంది మహిళలు విజయాల కొత్త శిఖరాలను చేరుకోవడానికి స్ఫూర్తినిస్తుందని ఆయన అన్నారు.

## టీచర్లే నిజమైన హీరోలు... వారిని గౌరవించండి..

మొదటి పేజి తరువాయి

'సింహం గడ్డం గీసుకుంటది. నేను గీసుకొను అని డైలాగులు చెబితే వెనక రీరికార్డింగులు వస్తాయి.సినీ హీరోలు నడిస్తే రీరికార్డింగులు వస్తాయి.కార్గిల్‌లో చనిపోయిన వారికి, ఉపాధ్యాయులకు రీరికార్డింగులు ఉండవు.కానీ వారే నిజమైన హీరోలు. వారిని గౌరవించండి.హీరోలని సినిమాల్లో నటించేవారిలో కాదు,మీ అధ్యాపకుల్లో చూసుకోండి.సినీ నటుడిగా చెప్తున్నా' అని పవన్ వ్యాఖ్యానించారు.'పాఠశాలలను ఆక్రమిస్తే మీరు గుండా యాక్ట్ కింద కేసులు పెట్టండి. ఆడపిల్లలను ఏడిపిస్తే అధ్యాపకులకు చెప్పండి మా దృష్టికి తీసుకొస్తారు.నిధులు దతక్కువ అయినా ఈ ప్రభుత్వం మనసు పెద్దది.మీ సమస్యల పరిష్కారాలకు దారులు వెతుకుతాం' అని పవన్ స్పష్టం చేశారు.అధ్యాపకులకు ఎక్కువ జీతం వచ్చే రోజు రావాలి. ఎంత వరకు సాధ్యమో తెలీదు కానీ..నేనైతే ప్రయత్నం చేస్తాను. పౌష్టికాహారం పిల్లలకే కాదు,అధ్యాపకులకు అందాలి.పాపం మాట్లాడి మాట్లాడి ఓపిక అయిపోతుంది. ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉంది. పిల్లల తల్లిదండ్రులు ఒత్తిడి పెట్టాలి. తీరని సమస్యలు తీర్చే బాధ్యత ప్రభుత్వానిది. పిల్లల సోషల్ మీడియా వాడకాన్ని



తల్లిదండ్రులు నియంత్రించాలి. చదువుకి, వికాసానికి వాడుతున్నారా చెడు మార్గాల వైపు వెళ్తున్నారా చూస్తూ ఉండాలి'అని డిప్యూటీ సీఎం సూచించారు.కడప నుండి ఇద్దరు ముఖ్యమంత్రులు వచ్చారు. ఎవరు ఎక్కడి నుండి వచ్చారు అనేది కాదు.దేశం మొత్తాన్ని ఒకేలా చూడాలి.కానీ ఇద్దరు ముఖ్యమంత్రులు ఇక్కడ నుండి వచ్చారు కదా..ఇక్కడ సమస్యలు ఏమి లేవు అనుకున్నాను. ఇక్కడ తాగు నీటి సమస్య ఇంత తీవ్రంగా ఉంది అని స్థానిక ఎమ్మెల్యే చెప్పేవరకు తెలీలేదు' అని పవన్ వ్యాఖ్యానించారు.'ఈ కార్యక్రమానికి కడపని ఎందుకు ఎంచుకున్నాను అంటే..ఇది ఎక్కువ గ్రంథాలయాలు ఉన్న నేల. చదువుల నేల కడప. సరిగ్గా భోజన సమయానికి నేను మాట్లాడే సమయం వచ్చింది.చిన్న పిల్లలైనా క్షమించండి. కానీ మీ మంచికోసమే కాబట్టి కొంచెంసేపు సమయం వెచ్చించండి'అంటూ పవన్ చిన్నారులను నవ్వించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను ప్రతిబింబిస్తూ రూపొందించిన "డ్రగ్స్ వద్దు బ్రో"క్యాంపెయిన్ పోస్టర్‌ను పవన్ ఆవిష్కరించారు.కడప మద్రాస్ రోడ్డులోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు.మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో భాగంగా,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నాణ్యత పరిశీలించేందుకు కడప మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనాన్ని స్వీకరించారు .రాష్ట్రవ్యాప్తంగా 44 వేల పాఠశాలల్లో విద్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా, కడప మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో పేరెంట్ - టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్నారు.ఈ సమావేశంలో భారీ సంఖ్యలో హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. తల్లితండ్రులు-ఉపాధ్యాయులు సమిష్టి బాధ్యత తీసుకున్నప్పుడే విద్యార్థుల భవిష్యత్తుకు మంచి మార్గం

## ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్ట్రేషన్‌కు అనుమతించొద్దు...సీఎం

మొదటి పేజి తరువాయి

ప్రతీ వాహనాన్ని కొనేటప్పుడు జీఎస్టీ ఛార్జీలను కట్టాల్సి ఉంటుంది.ఏపీకి చెందినవారు తెలంగాణ,కర్ణాటక,తమిళనాడుల్లో వాహనాలను కొనేటప్పుడు 28 శాతం దాకా జీఎస్టీ కడుతున్నారు.ఒకవేళ వాహనాన్ని ఏపీలోనే కొంటే..జీఎస్టీ ఆదాయంలో సగం (14 శాతం) రాష్ట్ర ఖజానాలోకి చేరుతుంది. అలా జరగకపోవడంతో జీఎస్టీ ఆదాయాన్ని ఏపీ ప్రభుత్వం కోల్పోతోంది.ఏపీవాసులు పొరుగు రాష్ట్రాల్లో వాహనాలు కొనడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి సగటున రూ.100 కోట్ల దాకా జీఎస్టీ ఆదాయాన్ని కోల్పోతోంది. ఇటీవలే ఈ అంశాన్ని ఏపీ రవాణా శాఖ ఉన్నతాధికారులు నేరుగా సీఎం చంద్రబాబుకు తెలియజేశారు. ఆయన స్పందిస్తూ..ఏపీవాసులు పొరుగు రాష్ట్రాల్లో కొనే వాహనాలకు ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్ట్రేషన్‌కు అనుమతించొద్దని నిర్దేశించారు.పొరుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ అయిన వాహనాలను ఏపీలో నెలకు మించి నడపకూడదు.ఆ వాహనాలను ఇక్కడే వినియోగించాలని భావిస్తే తొలుత రిజిస్ట్రేషన్ జరిగిన పొరుగు రాష్ట్రం నుంచి నిరభ్యంతర ధ్రువపత్రం తీసుకురావాలి. దాన్ని ఏపీ రవాణాశాఖకు సమర్పించి, జీవిత పన్ను చెల్లించి ఇక్కడి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. తెలంగాణలో రిజిస్ట్రేషన్ అయిన చాలా వాహనాలను ఏపీలో శాశ్వతంగా వినియోగిస్తున్నా రవాణాశాఖ పెద్దగా పట్టించుకోవడం లేదు.ప్రతి వాహన కంపెనీకి డీలర్లు ఉంటారు. వారికి ఒక నగరం, జిల్లాల పరిధి ఉంటుంది. అక్కడి వారికి మాత్రమే వాహనాలు విక్రయించాల్సి ఉంటుంది. అయినా పొరుగు రాష్ట్రాల్లోని డీలర్లు ఏపీ వారికి కూడా యథేచ్ఛగా వాహనాలు అమ్ముతున్నారు. దీంతో వాహనాలు విక్రయించే పరిధిపై ఆయా వాహనాల డీలర్లను విచారించాలని ఏపీ రవాణా శాఖ అధికారులు యోచిస్తున్నారు.

## విద్యార్థులు :స్మార్ట్ ఫోన్లకు బానిసలు

మొదటి పేజి తరువాయి



తరువాత విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థుల సూచనలు, సలహాలు ఆయన విన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులతో మమేకం అయ్యారు. పేరెంట్స్ అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న బోధన.. సదుపాయాల పైన ఆరా తీసారు. మధ్నా హ్న భోజన పథకం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. వారికి ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. ఇదే సమయంలో విద్యార్థులతో కాసేపు టగ్ ఆఫ్ వార్ ఆడించిన చంద్రబాబు అక్కడ లోకేష్ టీం ను ఓడించారు.అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని సీఎం పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది.విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు ఎక్కువగా బానిసలు అవుతున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. వారిని అలా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పేరెంట్స్ పైనే ఉందని చెప్పారు. ఎలక్ట్రానిక్ డివైసెస్‌తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.సైబర్ నేరగాళ్లు చాలా మంది తయారయ్యారని వారి చర్యలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాయమాటలతో స్నేహం పేరుతో జీవితాలు నాశనం చేసే స్థాయికు వారు వచ్చారన్నారు. టెక్నాలజీతో మంచితో పాటు చెడు ఉంటుందని గుర్తుంచుకో వాలని అన్నారు. డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే ప్రారంభం కావాలని చంద్రబాబు అన్నారు.ఒకసారి డ్రగ్స్ వ్యసనంలో పడితే తిరిగి మామూలు మనిషి కావడం కష్టమన్నారు. ఆ వ్యసనం సర్వనాశనం చేస్తుందని చంద్రబాబు హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 44 వేల ప్రభుత్వ పాఠశాలల్లో ఒకేసారి మెగా పేరెంట్ టీచర్ మీటింగులు జరుగుతున్నాయి. ఇందులో కోటి 20 లక్షల మంది పాల్గొంటున్నారు. ఈ మెగా పేరెంట్ టీచర్ మీట్ తో ఆంధ్రప్రదేశ్ ఒక చరిత్ర సృష్టించింది.మన సంస్కృతిలో తల్లి, తండ్రి, గురువుకి అధిక ప్రాధాన్యత ఉంది. అలాంటి తల్లి, తండ్రి, గురువుని అందరినీ కలిపి, ఈ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ పెట్టడం చాలా సంతోషాన్ని ఇస్తుంది.పిల్లలు స్కూలు రాకపోతే ఫోన్‌కు మెసేజ్ వచ్చే ఏర్పాటు చేస్తున్నాం. పరీక్షా ఫలితాలు, ఆరోగ్య విషయాలు కూడా తల్లిదండ్రుల ఫోన్‌కు మెసేజ్‌లు వస్తాయి. మీ పనుల్లో మీరుండి పిల్లల చదువును నిర్లక్ష్యం చేయవద్దు.భారత దేశ గొప్ప సంపద కుటుంబ వ్యవస్థ. నైతిక విలువలతో పిల్లలను పెంచాలి. మన పిల్లలు మనకు ఆస్తిగా తాయారు అవ్వాలి.ప్రసంగం మధ్యలో నమాజ్ వినిపించగానే, ప్రసంగం ఆపేసి, మత విశ్వాసాలని చంద్రబాబుగౌరవించారు.మెగా పేరెంట్ టీచర్ ప్రోగ్రాంలో ఆసక్తికర సన్నివేశం జరిగింది. చంద్రబాబు - లోకేష్ రెండు జట్లుగా ఇండోర్ స్టేడియంలో సరదాగా టగ్ ఆఫ్ వార్ గేమ్ ఆడారు. చంద్రబాబు వైపు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, అధికారులు ఉండగా.. లోకేశ్ వైపు ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఇతర అధికారులు ఉన్నారు. ఇందులో లోకేశ్ పై సీఎం చంద్రబాబు జట్టు గెలుపొందింది. అటు కడప లో జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు పవన్ హాజరయ్యారు.

## తెలంగాణలో శనివారం మధ్యాహ్నం మళ్లీ భూప్రకంపనలు

మొదటి పేజి తరువాయి

తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో ప్రకంపనలు సృష్టించింది. ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైందని పరిశోధకులు తెలిపారు. తాజాగా శనివారం తెలంగాణలోని మహబూబ్‌నగర్‌లో మరోసారి భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 3.0గా నమోదైనట్లు పరిశోధకులు వెల్లడించారు. భూప్రకంపనలతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.ఈ నెల 4న ములుగు జిల్లాలోని మేడారానికి ఉత్తర దిశలో భూకంప కేంద్రం రికార్డు అయ్యిందని శాస్త్రవేత్తలు తెలిపారు. భూమి లోపల దాదాపు 40 కి.మీ. దూరంలో భూకంప కేంద్రం నమోదైనట్లు చెప్పారు. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3 నమోదైంది. దీని ప్రభావంతో హైదరాబాద్, వరంగల్, హనుమకొండ, ఖమ్మం, భద్రాద్రి, ఏపీలోని పలు జిల్లాల్లో భూమి కంపించింది. దాదాపు 55 ఏళ్ల తర్వాత ఇంత తీవ్రస్థాయిలో భూమి కంపించినట్లు పరిశోధకులు తెలిపారు. భూమి పొరల మధ్య తేడాల కారణాల వల్ల భూప్రకంపనులు వస్తాయన్నారు. గోదావరి బెల్ట్‌లో భూమి పొరల మధ్య తేడాలున్నాయని, అందుకే పలుమార్లు ప్రకంపనలు సంభవిస్తుంటాయని పేర్కొన్నారు.ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కేంద్రానికి చుట్టూ 232 కిలోమీటర్ల పరిధిలో...ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలలో భూమి కంపించినట్లు తెలిపారు. 2018లో చివరిసారిగా తెలంగాణలో భూప్రకంపనలు వచ్చాయి. 5.0 తీవ్రత కంటే అధికంగా దక్షిణ భారతదేశంలో భూమి కంపించడం 55 ఏళ్ల తరువాత అదే మొదటిసారి అని శాస్త్రవేత్తలు అంటున్నారు.భూకంప తీవ్రతను బట్టి దేశాన్ని జోన్2, జోన్-3, జోన్-4, జోన్-5 ఇలా నాలుగు జోన్లుగా విభజించారు. జోన్-5 అత్యంత భూకంప క్రియాశీల ప్రాంతం కాగా, జోన్-2 అతి తక్కువ భూకంప తీవ్రత కలిగిన ప్రాంతం. తెలంగాణ అతి తక్కువ భూకంప స్థాయి కలిగిన జోన్-2లో ఉంది. గోదావరి బెల్డ్ ఫాల్ట్ జోన్ ఉంది. ఫాల్ట్ జోన్ అంటే భూ అంతర్భాగంలో రెండు బ్లాకులు ఒకదానితో ఒకటి అకస్మాత్తుగా జారిపడే ప్రదేశం. భూఅంతర్భాగంలో సర్దుబాటుల కారణంగా విడుదలయ్యే శక్తి భూప్రకంపనలకు దారితీస్తుంటాయి. గోదావరి బెల్డ్ లో వచ్చే భూప్రకంపనలపై పరిశోధనలు జరుగుతున్నాయి.

## రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేసిన హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

అని హరీశ్ రావు విమర్శించారు. "బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎంత ధాన్యం పండిందన్నది దాచినా దాగని సత్యం. 2014-15లో 68 లక్షల టన్నుల వరి పండితే... 2023-24లో 1.68 కోట్ల మెట్రిక్ టన్నుల వరి పండింది. 2014-15లో 1.31 కోట్ల ఎకరాలు ఉన్న సాగు విస్తీర్ణం... 2023-24 నాటికి 2.22 కోట్ల ఎకరాలకు పెరిగింది. ఇదంతా ఎవరి వల్ల సాధ్యమైందో రేవంత్ రెడ్డి చెప్పాలి" అని నిలదీశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో రోడ్డెక్కని రంగం అంటూ లేదని, విద్యార్థుల నుంచి అవ్వా తాత వరకు అన్ని వర్గాల వారిని రోడ్ల మీదికి తెచ్చిన గొప్పదనం రేవంత్ ప్రభుత్వానికే దక్కుతుందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి అక్కడ కూడా తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నాడని, ఆయన మాట్లాడిన భాషకు అర్థం ఏమిటో ఆ దేవుడికే తెలియాలని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్ ఊసరవెల్లిలా రంగులు మార్చుతాడని, లగచర్ల రైతుల దెబ్బకు భయపడి ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ అని మాటమార్చుతున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి ఉపాధి కల్పనపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే... కేటీఆర్ చెప్పినట్టు కల్వకుర్తిలో ఆయనకున్న 500 ఎకరాలను ఇచ్చేయాలని డిమాండ్ చేశారు.

## పత్రిక ప్రకటన


INDIA NON JUDICIAL
Government of Andhra Pradesh
e-Stamp

| | |
|---|---|
| Certificate No. | IN-AP40879026801055W |
| Certificate Issued Date | 15-Nov-2024 10:31 AM |
| Account Reference | CSCACC (GV)/ apcsceg07/ AP-ATP/ AP-ATPK1241/apkamp1241u |
| DDO Code | 27002308001 O/o IG R |
| Unique Doc. Reference | SUBIN-APAPCSCEG0769032813621283W |
| Purchased by | D S RANGAPPA |
| Description of Document | Article 0 Not Mentioned |
| Property Description | AFFIDAVIT |
| Consideration Price (Rs.) | 0 (Zero) |
| First Party | D S RANGAPPA |
| Second Party | Not Applicable |
| Paid By (For Whom) | D S RANGAPPA |
| Stamp Duty Amount(Rs.) | 20 (Twenty only) |

AFFIDAVIT

I, D S RANGAPPA @ RANGAPPA, S/O SANNARANGAPPA, AGED ABOUT 63 YEARS, R/O D.NO.4/162, THALIKERA VILLAGE, H/O MORUBAGAL GUDIBANDA MANDAL, SRISATHYASAI DIST, DO HEREBY SOLEMNLY AFFIRM AND STATE AS FOLLOWS:

1. I am the deponent herein
2. I swear and state that my name is RANGAPPA as per LIFE INSURANCE POLICY bearing No.02511923, and aadhar card bearing No.6175 2970 3522 my name is mentioned as D S RANGAPPA, bank account my name is mentioned as D S RANGAPPA instead of mentioning as RANGAPPA, both are one and the same of mine. the concerned authorities are insist me to produce an notary affidavit hence this affidavit for that effect.
3. I further submit that my name is RANGAPPA @ D S RANGAPPA, both are one and the same of mine.

I swear and state that the above para's are true and correct to the best of my knowledge and belief .

D S Rangappa
Deponent

affirmed and signed before me on 157-11-2024 at madakasira

Y.C. Govardhan Reddy
Public notary
NOTARY
Madakasira-515 301

Nov 15, 2024 13:45:41

గుడిబండ జనం రిపోర్టర్: గుడిబండ మండల పరిధిలోని తాళికెర గ్రామం రంగప్ప సన్నాఫ్ సన్నరంగప్ప,అను అతడు 15 సంవత్సరాల కిందట,ఐ.ఎన్.జి. వైశ్యాబ్యాంక్ లో ఎల్ఐసి,పాలసీ పొందినారు.ఆ సమయంలో వారి ఆధార్ కార్డు యందు రంగప్ప సన్నాఫ్,సన్నరంగప్ప మాత్రమే ఉన్నది.కానీ అతను యొక్క ఆధార్ కార్డు యందు,డి.ఎస్.రంగప్ప లెట్ సన్నరంగప్ప,ఉన్నది. దాని కొరకు ఎల్ఐసి పాలసీ బాండ్లులో డి.ఎస్.రంగప్ప సన్నాఫ్ లేట్ సన్నరంగప్ప అని అడ్రస్ చేంజ్ చేయాలని అఫిడవిట్

## గృహనిర్మాణంకు 5 లక్షల రూపాయలు పెట్టుబడి సహాయం చేస్తున్నారా లేక ఇందిరమ్మ ఇల్లు ఉచితంగా ఇస్తున్నారా మంత్రి చెప్పాలి

### డా జాడి రామరాజు నేత



హన్మకొండ(జనం రిపోర్టర్):డిసెంబర్ 8 ఆదివారం రోజున హన్మకొండ జిల్లా కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి ఆరు గ్యారంటీ లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి సంవత్సరం పూర్తి అయ్యింది కానీ ఇంతవరకుఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన చరిత్ర లేదు అదేవిదంగాపంచాయతీ ఎన్నికల్లో లబ్ది పొందడం కోసమే డిసెంబర్ 6 వ తేదీ రోజున విదేశీ పార్టీ నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి మంత్రులు నియోజకవర్గంకు 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పిన అధికార పార్టీ మంత్రులు నాయకులు నియోజకవర్గం కు ఇచ్చే 3500ఇండ్లు ఉచితంగా ఇస్తున్నారా లేక పెట్టుబడి సహాయం చేస్తున్నారో ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలని అన్నారు అదేవిదంగా కేంద్రప్రభుత్వంపెట్టుబడి సహాయం చేస్తున్నాదా లేక రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నాదా చెప్పాలి ఆదివాసీ దళిత బహుజనమైనార్టీవర్గాలకు పెట్టుబడి సహాయం చేసిన ఉచితంగా ఇచ్చిన గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారో ములుగు నియోజకవర్గం లో ఉన్నా ఏటూరునాగారం కన్నాయిగూడెం మంగపేట తడ్వాయి గంగారాం కొత్తగూడ మండలాలప్రజలకు మంత్రి చెప్పాలని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ నాయకులు ఇల్లు ఇప్పిస్తామనీ ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల నిరుపేదప్రజల అమాయకత్వం ఆసరా చేసుకొని ఇల్లు ఇప్పిస్తామని డబ్బులు వసూల్ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదాని అన్నారు అదేవిదంగా ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల అర్హులైనవారికీ ప్రధాన మంత్రి గ్రామీణ అవజ్ యోజన పథకంద్వారా ఇండ్లు మంజూరుచేపించే భాద్యత తీసుకొని ఇండ్లు మంజూరు చేపిస్తామని అన్నారు అదేవిదంగా ఇల్లు ఇప్పిస్తామని కాంగ్రెస్ తెరాస దళారీ వ్యవస్థ అడుగుతే డబ్బులు ఇచ్చి మోసపోకూడదని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

## రహీం సాహెబ్ కు సన్మానం.



పొన్నూరు (జనం రిపోర్టర్):ఆదరణ వెల్ఫేర్ సొసైటీ 10 వ వార్షికోత్సవం సందర్భంగా మార్కాపురం గోల సత్యనారాయణ జాతీయ కవి సమ్మేళనంలో పొన్నూరు కు చెందిన కవి, గాయకుడు ఆర్టీసీ కండక్టర్ షేక్ రహీమ్ సాహెబ్ ఆలపించిన"మాతృబాష" కవితా గానం చేశారు. ఆంధ్ర తెలంగాణ నుంచి వచ్చిన సాహితి కవులు, కవయిత్రులు, తెలుగు భాష అక్షర సభికుల మధ్యన జరిగిన గానామృతం అలరింపజేసింది. అనంతరం రహీం సాహెబ్ కు కార్యక్రమా నిర్వాహకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టాగ్ లైన్ కింగ్ ఆలపాటి , పివి ఆంజనీ కుమారి, డాక్టర్ సి నారాయణస్వామి , బృంద,ధనాసి ఉషా రాణి, ఆరెకటిక నాగేశ్వరావు ,చందు , శ్రీనివాసులు గంగిశెట్టి రమేష్ , సొపాటి ప్రభాకర్ (బ్రాహ్మణ కోడూరు), వెంకటేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్య బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్





బుట్టాయిగూడెం (జనం రిపోర్టర్):ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం పులిరామన్నగూడెం, రాజానగరం,నుతిరామన్నపాలెం, ముప్పినవారిగూడెం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల నందు ఏర్పాటుచేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ





తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల మధ్య ఒక దృఢమైన బంధాన్ని ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన కీలకమైన కార్యక్రమమే ఈ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం అని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతానికి తీసుకున్న నిర్ణయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం ఒక మైలురాయిలాంటిది అని తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యాపరంగా ప్రవర్తన పరంగా ఏ స్థాయిలో ఉన్నారు మరియు సమాజం పట్ల అవగాహన అంశాల పట్ల ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తెలుసుకోవడంతో పాటు అర్థం చేసుకోవడానికి తోడ్పడుతుందని సమాజ భాగస్వామ్యం ఉన్నప్పుడే ఏ రంగంలోనైనా అభివృద్ధి చెందుతుందనీ, ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్ర విద్యాభివృద్ధిలో కూడా సమాజం కీలక భాగస్వామ్యం కావాలనేదే వారి ప్రధాన ఆకాంక్ష అని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు మరియు విద్యా కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్య చిర్రి బాలరాజు







జీలుగుమిల్లి(జనం రిపోర్టర్):ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో గల స్కూల్ నందు పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన, నాణ్యమైన విద్య అందించేందుకు సలహాలు సూచనల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో హై స్కూల్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము సురేష్ ,పిన్నమనేని మధు టి నరసాపురం మాజీ జడ్పీటిసి నల్లారి చలపతిరావు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు...

## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు (జనం రిపోర్టర్):పొన్నూరు పట్టణంలోని జడ్పీ పాఠశాలలో ఆదివారం స్వర్గీయ ధూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ ట్రస్ట్ చింతలపూడి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ 522 మంది విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి వీరయ్య చౌదరి ఆశయ సాధన కోసం పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. సైకిల్ పంపిణీ అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ధూళిపాళ్ల సైకిల్ తొక్కి ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## మండే సుబ్రహ్మణ్యం కు "జాతీయ తెలుగు తేజం" అవార్డు



పొన్నూరు (జనం రిపోర్టర్): ప్రకాశం జిల్లా మార్కాపురం గోళ్ళ సత్యనారాయణ కళ్యాణ కళా మండపంలో ఆదివారం ఆదరణ వెల్ఫేర్ సంస్థ వారి 10 వ వార్షిక సందర్భంగా నిర్వహించిన తెలుగు వెలుగు సాహితీ సమయంలో బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం బోడపాడు గ్రామానికి చెందిన పొన్నూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మండే సుబ్రహ్మణ్యం కవితల పోటీలలో పాల్గొన్నారు. ఈ సాహితీ పోటీలలో " తెలుగు భాషా భూషణం "అనే శీర్షికతో తన కవితను స్వీయ పఠనం చేశారు. అందుకుగాను అధ్యక్షులు గొట్టిముక్కల చెన్నకేశవులు కన్వీనర్ ఉషారాణి, సాహితి వ్యక్తుల చేతుల మీదగా "జాతీయ తెలుగు తేజం" అవార్డును అందుకున్నారు. పొన్నూరు శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ బాషా, అకాడమిక్ డీన్ సోమశేఖర్, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## పొన్నూరులో నేవీ డే..



పొన్నూరు (జనం రిపోర్టర్):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం ఇటికంపాడు రోడ్డు లోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం ఈ ఎస్ ఎం వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నేవీ డిఫెన్స్ సొసైటీ ఫ్లాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఏవీఎం ఎస్ఎం సుభాని, హనుమంతరావు పాల్గొన్నారు. 1971లో జరిగిన ఇండియా- పాకిస్తాన్ యుద్ధంలో మన దేశానికి నావికాదళ లో అత్యంత ధైర్య సాహసాలను ప్రదర్శించి పాకిస్తాన్లోని కరాచీ నావెల్ బేస్ ను ధ్వంసం చేసిన కారణంగా మనదేశమునకు విజయం లభించింది. వారి ధైర్య సాహసాలను గుర్తు చేసుకుని నేవీ డే గాజరుపుకుంటున్నామని కార్యక్రమంలో వారు గుర్తు చేశారు. సైన్యంలో పనిచేసిన మాజీ సైనికులు, వీరనారీమణుల సహాయార్థం దేశ పౌరులందరూ విరాళాలు అందజేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో డిఫెన్స్ ఫ్లాగ్ డే అధ్యక్షుడు షేక్ మస్తాన్, మాజీ సైనికులు పాల్గొన్నారు.

## కంచికచర్ల పట్టణంలోని జుజ్జూరు రోడ్డు శంకుస్థాపన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



,ఎన్టీఆర్ జిల్లా,(జనం రిపోర్టర్): నందిగామ,డిసెంబర్ 8 : రోడ్ల అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలియజేశారు. 65 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో కంచికచర్ల పట్టణంలోని జుజ్జూరు రోడ్డు, నూతన రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ చేతులతో ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం గుంతలు లేని రాష్ట్రంగా మార్చేందుకు రోడ్ల అభివృద్ధికి వేల కోట్లు ప్రభుత్వ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి పాటుపడాల్సిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయన పాలనలో దోచుకోవటం దాచుకోవటం తప్ప రాష్ట్ర ప్రజలకు ఒరగా పెట్టింది ఏమి లేదన్నారు. గతంలో నందిగామ నియోజకవర్గాన్ని పరిపాలించిన అన్నదమ్ములు నందిగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తున్నాం అని తమ మాటల గారడీలతో నందిగామ నియోజకవర్గ ప్రజలను ఐదేళ్ల పరిపాలనలో పచ్చిగా మోసం చేశారని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సౌమ్య ఎద్దేవా చేశారు. గత పాలకుల హయాంలో అన్ని శిలాఫలకాలు మాత్రమే వేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ప్రజలు ఈ రోడ్డు నందు నడవలేని పరిస్థితి



నెలకొన్నాయని నా దృష్టికి రావడంతోనే ఈ రోడ్డు నూతన నిర్మాణానికి తక్షణమే ప్రభుత్వ నిధులు తీసుకొచ్చి ఈ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలియజేశారు. విజన్ ఉన్న నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నమాట ప్రకారం రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల పట్టణ మరియు వివిధ గ్రామాల కూటమి నేతలు పాల్గొన్నారు.

## కోడి కూయకముందే నిద్రలేచి నందిగామ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టిన మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు






ఎన్టీఆర్ జిల్లా,(జనం రిపోర్టర్): నందిగామ,డిసెంబర్ 8: నందిగామ పురపాలక సంఘం కమిషనర్ ఈవి రమణబాబు నందిగామ పట్టణము లో పురపాలకసంఘ కార్యాలయ బయట ప్రాంగణము నుండి ప్రధాన రహదారులు వరకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించుట జరిగినది. సదరు డ్రైవ్ నందు వ్యాపారులు మరియు ప్రజలు వ్యర్థాలను ఎక్కడ రోడ్ల మీద వేయకుండా మరియు ప్రధాన రహదారుల నందు గల డ్రైనేజీల యందు పారవేయకుండా పారిశుద్ధ్య సిబ్బంది వచ్చినప్పుడు వేయవలసినదిగా తెలిపారు. తద్వారా పట్టణము నందు పర్యావరణము కలుషితము కాకుండా ఉండుటకు ప్రజలు సహకరించవలసినదిగా తగు సూచనలు చేయుట జరిగినది. సదరు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నందు నందిగామపురపాలకసంఘ,శానిటరీ ఇన్స్పెక్టర్ (ఇ/సి),సచివాలయ వార్డు శానిటేషన్,ఎన్విరాన్మెంట్ సెక్రెటరీలు పాల్గొన్నారు

## సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలి సిఐటియు నాయకులు పిసి కేశవరావు




(కనిగిరి (జనం రిపోర్టర్):కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో ఆదివారం సిఐటియు కనిగిరి మండల జనరల్ బాడీ సమావేశం కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు పిసి కేశవరావు మాట్లాడుతూ సమ్మె కాలంలో ప్రభుత్వం అంగన్వాడి, మున్సిపల్ కార్మికులతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలని, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చాలని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలం వేతనాలను అమలు చేయాలని, సంక్రాంతి కానుకలను అందించాలని, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు సెలవులు మంజూరు చేయడంతో పాటు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. ఆశా కార్యకర్తలపై అధికారులు వేధింపులను ఆపాలని కోరారు. వీఆర్ఏలకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు సీత, పద్మజ, రాజ్యలక్ష్మి, దానం ,చెన్నమ్మ, సౌభాగ్యం, జి ఓబయ్య, చార్లెస్, లక్ష్మయ్య, పిచ్చయ్య ,భాస్కర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అప్ శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మోపిదేవి వెంకటరమణ రావు

### ప్రతిఒక్కరూ దైవ భక్తి తోపాటు మానవతం కలిగివుండాలి



రేపల్లె (జనం రిపోర్టర్): రేపల్లె రూరల్ మండలం బొందలగరువు గ్రామంలో శ్రీ సీతారామ మందిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అర్చక స్వాములు మోపిదేవిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామప్రజలు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు

## శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మోపిదేవి వెంకటరమణ రావు

### ప్రతిఒక్కరూ దైవ భక్తి తోపాటు మానవతం కలిగివుండాలి



రేపల్లె (జనం రిపోర్టర్): రేపల్లె రూరల్ మండలం బొందలగరువు గ్రామంలో శ్రీ సీతారామ మందిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అర్చక స్వాములు మోపిదేవిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామప్రజలు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు

## చెరుకు పంటకు మద్దతు ధనకై నేడు చలో కలెక్టరేట్ కు పిలుపు



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్):చెరుకు పంటకు మద్దతు ధర 4250 తో పాటు బోనస్1000 రూపాయలు ఇవ్వాలని నేడు కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో చలో కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చినట్లు కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న తెలిపారు. ఆదివారం ఆయన సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్ కార్యాలయానికి కొత్తకోట నుండి వనపర్తి వరకు జరిగే భారీ ర్యాలీలో చెరుకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలనిఅమరచింత, ధర్మాపూర్ పెద్దకడుమూరు చిన్న కడుమూర్, కొత్తపల్లి బెక్కరపల్లి గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో, జిల్లా కమిటీ సభ్యులు మహేంద్ర, తిరుపతయ్య, అరుణ్ కుమార్, చారి, వెంకటేశ్వర్ చారి, నర్వ డివిజన్ నాయకులు సత్య రెడ్డి, ఎం శ్రీను, నరసింహయ్య, కృష్ణయ్య, నర్సింలు రంగారెడ్డి, అమరచింత, అధ్యక్షులు రాజేందర్ గౌడ్, డివిజన్ కార్యదర్శి శ్రీను డివిజన్ నాయకులు ఆటో మల్లేష్, జి బాబు, కుమార్, శేఖర్ పాల్గొన్నారు.

# కళ్ళు ఉంటే అభివృద్ధి వైపు చూడండి ఆరోపణలు చేసే వారికి ప్రజలే బుద్ధి చెప్తారు...

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:అక్టోబర్ 08. పైలట్ ప్రాజెక్టు గా 900 వందల మీటర్ల మేజర్ నాల పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఠాకూర్....రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న 38వ డివిజన్ లో పైలట్ ప్రాజెక్టు గా మేజర్ నాల పనులు జరుగుతున్నా తీరును స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో కలిసి పనులను పరిశీలించి సంతృప్తి వ్యకపర్చిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గం లో మార్పు మొదలైందని దాదాపు 25 సంవత్సరాలుగా ఈ పరిశ్రామిక ప్రాంతంలో ప్రజల మధ్యలోనే ఉన్నట్టు, గత ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధిని నోచుకోలేదని గుర్తు చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు లేక చెత్తచెదరం కురుకుపోయి చెడు వ్యర్థాలతో దుర్వాసనతో ప్రజలు చాలా ఇబ్బందికి గురయ్యేవారని పేర్కొన్నారు.రోడ్ల నిర్మాణం వెడల్పు లైటింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేయలేదని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు 500 కోట్ల రూపాయలు మంజూరు కాగా, 200 వందల 80 కోట్ల వ్యాయామంతో టెండర్లు పూర్తయ్యాయి పనులు ప్రారంభమయ్యాన్ని తెలిపారు. మొదటి సంవత్సరకాలంలో నిధులు సమకూర్చి టెండర్లు పూర్తి చేసాం అని తెలిపారు.ద్వితీయ సంవత్సరం ఆదర్శవంతంగా అద్భుతంగా నియోజకవర్గానికి పూర్వ వైభవంతో పాటు ఈ ప్రాంతంలో అనేక సదుపాయాలు విద్యా, వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు.నియోజకవర్గ అభివృద్ధి దేంగా పనిచేస్తున్న మాకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధిపై దృష్టి సరిస్తూ ముందుకు వెళు_న్నామని ఆరోపణలు చేసే వారికి మేం చేస్తున్న అభివృద్ధి సమాధానం అంటూ పేర్కొన్నారు.రామగుండం ప్రజలు ఎన్నికల ముందు ఏదైతే మార్పు కావాలని కోరుకున్నారో ఆ మార్పును యేడాది పాలన లోనే సాదించుకున్నాం , ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడంలో నాకు సహకారాన్ని అందిస్తున్న నా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అదేవిధంగా నా వెంట నడుస్తూ, నాకు చేదోడువాదోడుగా ఉంటున్న నా కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు,రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడానికి ప్రజలు ఇచ్చిన , ప్రజలు మెచ్చిన పాలనను అందించడంలో శక్తి వంచన లేకుండా మీలో ఒక్కడిగా కలిసి రామగుండానికి పూర్వవైభవం తీసుకురావాడినికి మనం ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నాం 25 సంవత్సరాలుగా గత పాలకులు చేయలేని అనేక కార్యక్రమాలు మనం గెలిచిన 6 నెలల్లో చేసి మార్పును రామగుండం ప్రజలకు చూపించిన ఘనత మీ అందరిదీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితను కలిసిన మక్తల్ జాగృతి నేతలు



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్): తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు మాజీ ఎంపీ ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వగృహంలో తెలంగాణ జాగృతి ఉమ్మడి మహబూబ్ నగర్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ జాగృతి కార్యక్రమాల కార్యచరణ ప్రస్తుత రాజకీయాల విశ్లేషణ జాగృతి సంస్థ బలోపేతం సామాజిక సేవ కార్యక్రమాలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన చారి తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెంకట మూర్తి నారాయణపేట జిల్లా అధ్యక్షులు శ్రీధర్ జాగృతి నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు సయ్యద్ కలాం పాషా విజయ భాస్కర్ రెడ్డి ప్రభాకర్ సర్దార్ బెగ్ అరవింద్ విజయ్ శైలజ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాట ఆంజనేయుని దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

## టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్



అమరచింత మండలంలోని(జనం రిపోర్టర్): సింగంపేట గ్రామ శివారులో వెలసిన బాట ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి తలవంత కృషి చేస్తానని టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజు గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన పాట ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద భక్తుల



సౌకర్యార్థం షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేశం నాగరాజు గౌడ్ తన చేతుల మీదుగా షెడ్డు నిర్మాణానికి గ్రామ ప్రజలు పెద్దలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు దాతలతో కలిసి టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. షెడ్ నిర్మాణానికి అలాగే స్థలాన్ని ఇచ్చిన దాతలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో భూమి దాత సింగంపేట మాజీ సర్పంచ్ విజయలక్ష్మి రాములు గౌడ్, హన్మంతు రేకుల షెడ్డు దాత కటీకేర మన్నెమ్మగోవింద్ అమరచింత మండల అధ్యక్షులు కె జి మహేందర్ రెడ్డి అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ , సింగంపేట గ్రామ అధ్యక్షులు నర్సింలు గౌడ్ బాలయ్య , వెంకటేష్ , కురుమన్న , శ్రీనివాస్ అన్నమయ్య, పాల హనుమంత్ , రఫీ, మణి వర్ధన్ రెడ్డి , నాగేష్, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య, మోహన్ రెడ్డి , సింగంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

## డిసెంబర్ 31 లోపుమున్సిపాలిటీ పన్నులు చెల్లించాలి



రేపల్లె (జనం రిపోర్టర్):రేపల్లె పట్టణ ప్రజలు ఇంటి పన్ను మంచినీటి కుళాయిల పన్ను ఖాళీ స్థలాల పన్నులు ఇతర షాపుల అద్దెలు డిసెంబర్ 31వ తేదీలోపుగా చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించవలసిందిగా రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు కోరారు.. తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పట్నంలో ప్రజలు ఇంటి పన్నుల కన్న ఎక్కువగా నీటి పన్ను అధికంగా చెల్లించవలసి ఉన్నదని సకాలంలో టాక్సీలు అన్ని చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించవలసిందిగా కమిషనర్ కోరారు. డిసెంబర్ 31వ తేదీ లోగా మంచినీటి కుళాయి పన్నులుచెల్లించని యెడల కనెక్షన్లు తొలగించడం జరుగుతుందని కమిషనర్ ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు సూచించారు. ..

# పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

## పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్





జూలపల్లి, (జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మన వేణి లక్ష్మి- కొమురయ్య కూతురు శ్రీలేఖ వివాహానికి మరియు జూలపల్లి మండల కేంద్రానికి చెందిన తమ్మడవేని బొందమ్మ- కీర్తిశేషులు కనకయ్య కుమార్తె రజిత వివాహానికి వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరై, స్థానిక నాయకుల కోరిక మేరకు నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున ఇరువురికి కలిపి మొత్తముగా ఇరువై వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి నూతన జంటలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పొలగాని సతీష్ నాయకులు దండె వెంకటేశం, పసునూటి శ్రీనివాస్, మల్లెత్తుల కనకయ్య, మేర శ్రీనివాస్, అంకూస్ మహమ్మద్, మల్లెత్తుల నర్సయ్య, బాణాల కొమురయ్య, ఆవుల ఐలయ్య, తాజోద్దీన్, మల్లెత్తుల రమేష్, సిలువేరి మహేష్, కొమ్మ ఐలయ్య, అబ్బుమియా, బొమ్మనవేని రాజయ్య, బొమ్మనవేని చంద్రయ్య, గాండ్ల చంద్రయ్య, మారం మల్లయ్య, చొప్పరి కనుకయ్య, బొమ్మనవేని కనుకయ్య, చొప్పరి మహెష్, పాశం మల్లయ్య, బత్తిని వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..... పూలే అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి.....

## ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, బి, రాజయ్య



రామగుండం:(జనం రిపోర్టర్):రామగుండం:అక్టోబర్ 08. ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం,ప్రపంచానికే దిక్సూచిగా నిలిచిందని, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ ,బి ,రాజయ్య,, గాంధీ డిగ్రీ కాలేజీ లెక్చరర్ ఆర్నకొండ వెంకటేశ్వర్లు అన్నారు, ప్రపంచానికే దిశా నిర్దేశం చేసిన గొప్ప భారత రాజ్యాంగం అందించిన మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనను స్వీకరించిన బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకున్నారన్నారు,సీనియర్ ఐఏఎస్ అధికారి మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధుల దిశా నిర్దేశంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు గురువైన మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిట ప్రతి వారం పూలే అంబేద్కర్ జ్ఞానమాల నిర్వహించడం గొప్ప విషయం అన్నారు, దళిత అనగారిన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా సాంస్కృతికంగా చైతన్యవంతులు కావడం కోసం పూలే అంబేద్కర్ జ్ఞానమాల ఉపయోగపడుతుందన్నారు, కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్, బూడిద మహేందర్, నువ్వు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాళ్ల కిష్టయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్, శనిగరపు రామస్వామి, జిల్లా కో,కన్వీనర్లు,ఆకునూరి బాల అంకుష్, గద్దల శశిభూషణ్, పెరిక రవి, ఏఐటీయూసీ నాయకులు ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మారపల్లి రవికుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఈదునూరి రాజేశ్వర్,ఎం.డి నవాబ్, రామగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుత పులుల నుంచి కాపాడండి మహాప్రభువు



గుడిబండ (జనం రిపోర్టర్):గుడిబండ మండల కేంద్రంలో గ్రామం కొండకు ఆనుకుని ఉండడంతో చిరుత సంచారంతో భయాందోళనకు గురవుతున్నారు గుడిబండ గ్రామ ప్రజలు వివరాల్లోకి వెళితే గ్రామంలోని,మోరబాగల్ రోడ్డులో గల ఎస్సీ ఎస్టీ బీసీ తదితర ప్రజలుదాదాపుకొన్నిసంవత్సరాలుగా ఇళ్ళు నిర్మించుకున్నారు ఇలానే రెండు మూడు సార్లు చిరుత సంచారంతో మండలంలోని పలు గ్రామాలలోమేకలు,గొర్రెలు,పశువులు గేదె తదితర మూగజీవులపై చిరుత దాడి జరుగుతూనే ఉంది ఈ విషయం కొన్ని పత్రికలో కూడా ప్రచురణమైంది. కానీ ఫారెస్ట్ అధికారులు తూతూ మంత్రంగా వన్యప్రాణులు కాపాడే పనిలో పూర్తిగా విఫలమైనట్లు మండల కేంద్రంలోని గుడిబండ గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తంచేశారు.ఈక్రమంలో శనివారం రాత్రి గ్రామానికి చెందిన శ్రీరామప్ప ఇంటి ఆవరణంలో తాను పెంచి పోషించుకున్న కుక్కపై సుమారు రాత్రి పది గంటల సమయంలో చిరుత దాడిచేసిందని ఆయన తెలియజేశారు.మా ఇల్లు మాగ్రామానికి చెందిన కొండకు అనుకొనిఉండడంకొన్నిదశాబ్దాలుగా మాగ్రామం కొండకు అనుకొని ఉంది.చిరుతగ్రామాల్లోసంచరిస్తుంటే ఫారెస్ట్ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా పర్యటించి అవగాహన కలిగిస్తున్నట్లు ఫోటోలకు ఫోజులు ఇచ్చి వెళ్లిపోతున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై శనివారం రాత్రి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిస్తే ఉదయం పర్యటించి ప్రజలకు అవగాహన నిర్వహిస్తున్న సందర్భంలోప్రజలపైనే ఎదురుదాడికి దిగారు.విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ జీ బీ కరుణాకర్ గౌడ్,అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అడవిలో జీవిస్తున్న చిరుత ఎలుగుబంటి తదితర వన్యప్రణాలను కాపాడందుకే మీకు మీ అటవీశాఖ అధికారులకు లక్షల్లో ఖర్చు చేస్తుందని మీ కుటుంబాలకు భరోసాగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక మొత్తంలో నెలసరి జీతం చెల్లించడంతోపాటు అనేక సదుపాయాలు కల్పిస్తుందని ఆయన అటవీ శాఖ అధికారులకు తెలిపారు ఈ క్రమంలో ఇదే విషయంపై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సంజీవరాయుడు ను విచారణ కోరగా ఆయన మాట్లాడుతూ గుడిబండ గ్రామం కొండ ప్రాంతం కావడంతో చిరుత సంచారం జరుగుతున్న విషయం వాస్తవం అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మా పైన అధికారులతో మాట్లాడండి అని డివిజన్ ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ని సంప్రదించాలని అన్నారు నాకు నాలుగు మండలాలు ఇన్చార్జిగా ఉంటున్నానని అటవీ శాఖ లో తగినంత సిబ్బంది లేకపోవడంతోని ఇలాంటివి జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# దాతృత్వానికి ప్రతీక రతన్ టాటా







నందలూరు, (జనం రిపోర్టర్):లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నాగిరెడ్డిపల్లి గ్రంథాలయమునకు " సక్సెస్ ప్రిన్సిపల్స్ ఆఫ్ రతన్ టాటా " మరియు " అమ్మ డైరీలో కొన్ని పేజీలు " పుస్తకములను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విభ ఎరిడేట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బచ్చు జయ భాస్కరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రతన్ టాటా జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన గొప్ప మానవతావాది , దానశీలి, చారిటీస్ ద్వారా వారి ఆదాయంలో 60% పేదలకు పంచిపెట్టిన మహానుభావుడని, అటువంటి టాటా జీవితానికి సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించడం తన అదృష్టం గా భావిస్తున్నాను అని తెలియజేశారు. ఎస్ ఐ మన్నెం రామమోహన్ మాట్లాడుతూ " అమ్మ డైరీలో కొన్ని పేజీలు " పుస్తకము ప్రస్తుతం చాలా పాపులర్ అయి లక్ష కాపీలు అమ్ముడు అయిందని, ఇప్పటి డిజిటల్ ట్రెండ్ లో కూడా ఇటీవల ఇంత పాపులర్ అయిన పుస్తకము ఇదేనని కాబట్టి ఈ రెండు పుస్తకములను నేటి నుంచి నాగిరెడ్డిపల్లి గ్రంథాలయంలో అందుబాటులో ఉంచడం జరిగిందని, పాఠకులు చదివి వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుర్రా మణి యాదవ్, మోడపోతుల రాము, కొత్తపల్లి రాజా చారి, జంగం శెట్టి హరి, గుండు సురేష్ మరియు తీగలకుంట వెంకటేశులు పాల్గొనడం జరిగింది.

# గురుకుల పాఠశాలల బలోపేతానికి తోడ్పాటు నందించండి కానీ! నిర్వీర్యం చేసేటటువంటి పరిస్థితులను కల్పించవద్దు

హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్): గురుకుల జేఏసీ కేంద్ర కార్యాలయం నాగోల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘ ముఖ్య బాధ్యులు ఇటీవల గురుకులాలపై వస్తున్నటువంటి ఆరోపణలు ఖండిస్తున్న సందర్భంగా రాజకీయ పార్టీలకు,వాటి యువజన సంఘాలకు విద్యార్థి సంఘాలకు గురుకుల జేఏసీ విజ్ఞప్తి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1971 వ సంవత్సరంలో పీవీ నరసింహారావు, ఆలోచనల మేరకు ఏర్పాటైనటువంటి ప్రభుత్వ గురుకుల వ్యవస్థ విజయవంతంగా నడుస్తున్నటువంటి పరిస్థితులను బేరీజు వేసుకొని ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, సమయంలో 1984 సంవత్సరాలనుండి ఎస్సీ గురుకులాలు స్థాపించబడ్డాయి. జనరల్ గురుకులాలు మరియు ఎస్సీ గురుకులాల యొక్క అభివృద్ధిని చూసి 1998 ఎస్టి గురుకులాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేవలం 300 లోపు ఉన్నటువంటి గురుకులాలు తెలంగాణ ఏర్పడ్డ తర్వాత 1023 గురుకులాలుగా ఏర్పాటు కావడం అనేటటువంటిది గురుకుల విద్యా వ్యవస్థ పైన మరియు అందులో పని చేస్తున్నటువంటి ఉద్యోగ ఉపాధ్యాయ వర్గం పైన ప్రభుత్వంకు ఉన్న నమ్మకానికి నిదర్శనంప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ గురుకులాలలో చదువుతున్నటువంటి ఆరు లక్షల మంది విద్యార్థులు పూర్తిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు చెందిన పేద మధ్యతరగతి వారు మాత్రమే.దురదృష్టవశాత్తు ప్రభుత్వ గురుకులాల్లో జరిగినటువంటి కొన్ని చిన్న చిన్న సంఘటనలను రాజకీయ పార్టీలు,వాటి అనుబంధ సంఘాలు తమ స్వార్ధ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని చూడడం పూర్తిగా ఖండించదగిన అంశం. ఈరోజు గురుకులాలలో ఉన్నటువంటి చిన్న చిన్న అంశాలు గత 20 సంవత్సరాలుగా ఉన్నటువంటివే.ఈ అంశాలు గతంలో ఎప్పుడు జరగలేనట్టుగా కేవలం ఇప్పుడే జరుగుతున్నట్టుగా కొన్ని రాజకీయ పార్టీలు వాడుకోవడం గురుకుల జేఏసీ పక్షాన ఖండిస్తున్నాం. గురుకులాల్లోజరుగుతున్నటువంటి చిన్న చిన్న సంఘటనలు కేవలం మానవ తప్పిదాలే తప్ప వ్యవస్థపరమైనటువంటి లోపాలు కాదని ఈ సందర్భంగా ప్రకటిస్తున్నాం.దురదృష్టం ఏంటంటే ఈ వ్యవస్థ పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తులు కూడా సమస్యను పక్కదారి పట్టిస్తూ ప్రభుత్వాన్ని,ఇందులో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాన్ని దోషులుగా చిత్రీకరించడం పూర్తిగా ఖండించదగిన అంశం.గురుకుల జేఏసి పక్షాన విజ్ఞప్తి గురుకులాలను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో తీసుకుపోయే విధంగా సహకరించండి.ఈరోజు కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్నటువంటి కార్యక్రమాల వల్ల గురుకులాలో పనిచేస్తున్నటువంటి ప్రతి ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గం క్షణక్షణం భయభ్రాంతులకు గురవుతూ పనిచేస్తున్నారు. గతంలో గురుకులాలలో ఉన్నటువంటి నియంతృత్వ పోకడల నుంచి ఇప్పుడిప్పుడే ప్రజాస్వామ్యకమైన వ్యవస్థలో పనిచేస్తున్నామనేటటువంటి భావనలో ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గం గురుకులాల్లో నేడు ఉన్నది.కానీ ఈ మధ్యకాలంలో రాజకీయ పార్టీల నుంచి వాటి అనుబంధ సంఘాల నుంచి వస్తున్నటువంటి ఒత్తిడి వల్ల 30 వేల మంది ఉపాధ్యాయ ఉద్యోగ వర్గం తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నది అని గురుకుల జేఏసీ పక్షాన ప్రకటిస్తున్నాం గతంలో జరిగినటువంటి అవినీతి అక్రమాల పైన ముఖ్యమంత్రి ఏదయినా విచారణ కు ఆదేశిస్తే 2012 నుండీ 2023 వరకు జరిగిన అన్ని అవినీతి అక్రమాలు మరియు విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగులకు జరిగిన అనేక నష్టాలలో దోషులను శిక్షించడానికి, సాక్షాలతో సహా నిరూపించటానికి గురుకుల జేఏసీ పక్షాన పూర్తిగా సహకరిస్తామని ప్రకటిస్తున్నాము.వెంటనే విచారణ కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.ప్రస్తుత ప్రభుత్వము యొక్క చొరవ వల్ల పారదర్శకంగా జరిగినటువంటి విధానం వల్ల 9,000 కు పైగా నూతన నియామకాలు,మూడు వేలకు మందికి పైగా ప్రమోషన్స్, 4000 మందికి బదిలీలు జరిగి ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలు సంతోషంతో ప్రభుత్వం నిర్దేశించినటువంటి లక్ష్యాన్ని పూర్తి చేయడానికి రెట్టింపు ఉత్సాహంతో పని చేయుచున్నారు.గత 8 సంవత్సరాలుగా పెరగని మెస్ చార్జెస్ వల్ల విద్యార్థులు అందిస్తున్నటువంటి డైట్ లో నాణ్యత లోపిస్తుందని అందువల్ల వెంటనే మిస్ చార్జీలు పెంచాలని సెప్టెంబర్ 28వ తారీకు రోజు గురుకుల చేసి పక్షాన ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించిన సందర్భంలో మొట్టమొదటి డిమాండ్ అయినటువంటి మేస్ చార్జీల పెంపుకు ప్రభుత్వం వెంటనే స్పందించి సుమారు 40 శాతం వరకు మిస్ చార్జీలు పెంచడం అనేటటువంటిది ఒక చారిత్రకమైనటువంటి అంశంగా గురుకుల జేఏసీ ప్రకటిస్తూ, పెరిగిన మెస్ ఛార్జీల వల్ల ఈరోజు గురుకులాలలో నాణ్యమైనటువంటి భోజనాన్ని అందిస్తున్నామని గురుకుల జేఏసీ పక్షాన స్పష్టంగా పేర్కొంటున్నాము. ఇకముందు గురుకులాలని రాజకీయాలకు వాడుకోవద్దని విజ్ఞప్తి చేస్తూ గురుకుల టీచర్స్ అందరూ దైర్యంగా ఇటు వంటి చర్యలను ఎదుర్కోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము,కృతజ్ఞతలతోజి డా.సి.శారద అధ్యక్షురాలు డా.సత్యశ్రీదేవి కార్యదర్శి పి.సింధూర సంయుక్త కార్యదర్శి ఆశా కుమారి కోశాధికారి వనజ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాధారాణి ఎగ్జిక్యూటివ్ మెంబర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ.డిగ్రీ విభాగం జేఏసీ,(టీజీ ఏఆర్ ఐఈ ఏ )

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కోఆర్డినేటర్ మాదారి భోజరాజు కు ఘన సన్మానం



అమరచింత (వనపర్తి)(జనం రిపోర్టర్):వనపర్తి మాల జాతి ముద్దుబిడ్డ మాదారి భోజరాజు , గత మూడు నెలల నుండి వనపర్తి జిల్లాలోని ప్రతి గ్రామ%శీ%లో తిరుగుతూ, మాల జాతి సోదరులను చైతన్య పరుస్తూ ఎస్సీ వర్గీకరణ జరిగితే కలిగే నష్టాలను వివరిస్తూ , చైతన్య పరుస్తూ, వృత్తిని సైతం పక్కన పెట్టి , జాతి కోసం అహర్నిశలు కృషిచేస్తూ, నాగర్ కర్నూల్ లో జరిగిన సభకు హైదరాబాదులో జరిగిన మాలల సింహగర్జనకు వనపర్తి జిల్లా నుంచి మాల పెద్దలందరినీ ఏకం చేస్తూ ప్రతి గ్రామానికి బస్సును ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించి , పెద్ద ఎత్తున వెయ్యి మంది దాకా హైదరాబాద్ సభకు వనపర్తి జిల్లా నుంచి తరలించి , మరియు నిత్యం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సభ సక్సెస్ జరిగే వరకు ముందుండి నడిపించిన వ్యక్తి జాతి అభివృద్ధి కోసం పాటుపడుతున్న భోజరాజును ,మాధరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో, ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, రంగస్వామి, బాలస్వామి, కురుమూర్తి ,నరేష్, రమేష్, రాజ్ కుమార్, రఘు, వేణు, యాదగిరి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

## విద్యా భోదన ఎలా ఉండాలంటే..!

### (విశ్లేషణ)

తరగతి గదిలో పాఠాలు చెప్పడమంటే%ొ% ఒక తరం తలరాతను రాయడం. ఒక దేశం భవితకు పునాది వేయడం. చిన్నారుల చెయ్యి పుచ్చుకొని విజ్ఞాన వనంలో విహరింపజేయడం, మంచేదో చెడేదో చెబుతూ విద్యార్థుల వ్యక్తిత్వానికి విలువల వన్నెలద్దడం గురువులు చేసే పని. అలాంటి గురువులందరూ భారతీయ సంస్కృతి లో సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపాలయ్యారు. 'ఆచార్య దేవోభవ' అన్న మాటకు అర్థం చెబుతూ బడి పిల్లలను సొంత బిడ్డలుగా చూసుకునే ఉపాధ్యాయులు నేటికీ కోకొల్లలు. పేద కుటుంబాల చిన్నారులకు ఫీజులు కట్టి పుస్తకాలు కొనిచ్చే మాస్టార్లు, వ్యక్తిగత శ్రద్ధతో వినూత్న బోధనా పద్ధతులతో విద్యార్థులను సానపట్టే టీచర్లూ గణనీయంగానే ఉన్నారు. సమాజంలోని కుళ్లంతా పసిపిల్లల మెదళ్లలోకి చొరపడకుండా జాగ్రత్తగా పాఠాలు చెప్పే ఉపాధ్యాయులతో విద్యార్థుల భవిష్యత్తు ఆశాజనకంగా మారుతుంది. సమానత్వం, లౌకికవాదం వంటి రాజ్యాంగ విలువల గురించి చెబుతూ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిందీ వారే. ఆరోగ్యకరంగా, గౌరవప్రదంగా, స్వేచ్ఛగా ఎదిగేందుకు చిన్నారులకు అన్ని అవకాశాలూ, సదుపాయాలూ కల్పించాల్సింది రాజ్యమేనని 39(ఎఫ్) రాజ్యాంగ అధికరణ స్పష్టంగా చెబుతోంది. ఇందుకు అనుగుణంగా సర్కారు బడుల్లో పిల్లలకు అటువంటి సురక్షిత వాతావరణం కల్పించవలసింది ఉపాధ్యాయులు. ఓర్పుగా నేర్పుతో పాఠాలను పిల్లలకు కరతలామలకం చేయడం ఉపాధ్యాయుల విధ్యుక్తధర్మం. చిన్నారులపై శారీరక, మానసిక వేధింపులు లేకుండా అర్థమయ్యేలా బోధన సాగాలి. ఇందుకు ఒక్కో ఉపాధ్యాయుడిది ఒక్కో శైలిలో బోధన ఉంటుంది. ఆ శైలి విద్యార్థులకు అర్ధమయ్యేలా ఉండాలి. శరవేగంగా మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా పాఠశాలల స్వరూపం, ఉపాధ్యాయుల బోధన తీరును సంస్కరించవలసిన అవసరముంది. ప్రస్తుత విద్యావ్యవస్థ విద్యార్థులను ఏళ్ల తరబడి ఓ మూస విధానంలో నడిపిస్తూ అందరినీ ఒకే తరహాలో ఉండే నమూనాలుగా తయారు చేస్తోంది. తరగతి గది అనేది విద్యార్థులు ఏం నేర్చుకోవాలో బోధించేది కాదు. తమంతట తాము తెలుసుకోవానికి ప్రోత్సహిస్తూ తమ ఆసక్తులను గుర్తెరిగి వాటిని ఎలా పెంపొందించుకోవాలో తెలియజేసే మార్గదర్శిలా ఉండాలి. ఈ మేరకు జాతీయ విద్యా విధానం 2020 ప్రతిపాదించినట్లుగా విద్యా సంస్కరణలు జరగాలి. పిల్లల మానసిక వికాసం పెంపొందించేలా మూడేళ్లలోపు చిన్నారుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి. ప్రాథమిక స్థాయి తరగతుల బోధన ప్రధానంగా చదవడం, రాయడంపైన ఉంటుంది. పరిశీలన, అవగాహన, సృజనాత్మకత, ఆలోచనాత్మకత వంటి విషయాలు చదవడం, రాయడం ద్వారా అబ్బుతుంది. ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రధానంగా దోహదపడుతారు.తరగతి గదిలో లేదా ఇంటి వద్ద తగినన్ని కథల పుస్తకాలు, పోస్టర్లు, మ్యాగజైన్లు, వార్తా పత్రికలు, న్యూస్ లెటర్లు, బొమ్మలతో కూడిన వ్యాఖ్యానాలు, వివిధ విషయాలు తెలియపరిచే కరపత్రాల వంటి సామాగ్రి ద్వారా చదుకోవాలనే వాతావరణం కల్పించడం ఎంతో అవసరం. ఇది కాస్త అనుభవాత్మక అభ్యసన వైపు మళ్ళిస్తుంది. వినడం, మాట్లాడం, చదవడం, రాయడం ప్రధానాంశంగా ప్రాథమిక విద్యా ప్రామాణికల పట్టికలో చేర్చిన విషయం తెలిసిందే. పిల్లల అభ్యసనా ప్రక్రియలో తల్లిదండ్రుల పాత్ర ప్రధానమైనది. ఇంటి వద్ద పిల్లల ప్రగతి, వారి చదువు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. చదువుకు అవసరమయ్యే సామాగ్రి, అనువైన వాతావరణం కల్పించాలి. విద్య వైపు దృష్టి మరల్చడానికి అవసరమయ్యే అధిక పరిజ్ఞానాన్ని అందివ్వడానికి తోడ్పడాలి. మెదడు, మేధస్సుకు సంబంధించిన విద్యను పిల్లలకు అందివ్వడంలో అతి జాగరూకతతో వ్యవహరించాలి. మేధస్సు పెరిగి, అవగాహన పెంపొందించేందుకు వీలుగా చర్యలుండాలి. చిన్నారులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తూ, ఎలా ప్రతిస్పందిస్తున్నారనే అంశాన్ని అధ్యయనం చేయాలి. ఈ సామర్థ్యం పెంపొందేలా విద్య ఉండాలి. ముఖ్యంగా దృశ్య శ్రవణ మాధ్యమాలకు స్పందన ఎలా ఉందనే విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. రంగులను గుర్తించడం, వివిధ ఆకృతులను పసిగట్టడంలో ప్రతిస్పందించే తీరును గమనించాలి. ఇందుకు అనువైన వాతావరణం, బోధన ఉండాలి. తక్కువ ఖర్చులో దొరికే 'లెర్నింగ్ ఎయిడ్స్'ను రూపొందించాలి. వాటిలో ఎక్కువగా పిల్లలు ఆడుకునే రంగుల వస్తువులు, వివిధ ఆకృతుల బిళ్లలు, బొమ్మలు, టోపీలు, పడవలు వంటి వాటిని కాగితాలతో తయారు చేసి చూపాలి.బోధనలో భాగంగా చాలా మంది ఉపాధ్యాయులు బొమ్మలను ఉపయోగిస్తుంటారు. పర్యావరణానికి నష్టం కలిగించే పాలిథిన్‌ను పక్కనపెట్టి వస్త్రం, తోలు, కాగితంతో పిల్లల చెంతే ప్రయోగశాలను తలపించే బొమ్మలు రూపొందిస్తుంటారు. డ్రాయింగ్ షీట్స్, న్యూస్ పేపర్లు, కత్తెర ఉపయోగించి ఆకట్టుకునేలా అస్థిపంజరం, ఊపిరితిత్తులు, కిడ్నీ తదితర బోధనోపకరణాలు రూపొందించి, వీటిని పిల్లల ముందు ప్రదర్శిస్తూ పాఠాలు బోధిస్తున్నారు. పర్యావరణ హితంగా రంగురంగుల వస్త్రాలతో కాకి, చిలుక తదితర మరెన్నో బొమ్మలను తయారుచేసి పాఠాలను అర్థవంతంగా చెప్తున్నారు. జంతువులు, పక్షులు, మనుషులు ఇలా రకరకాలైన తోలు బొమ్మలను తయారు చేస్తూ ఆహ్లాదకర వాతావరణంలో పాఠాలు బోధిస్తున్నారు. బెలూన్లు, వాడిపారేసిన వస్తువులతో లోలకం, బారోమీటర్, ధ్వని ప్రసరణ, విద్యుత్ అయస్కాంత తరంగాలను గుర్తించే పరికరాలను ప్రయోగాల కోసం తయారు చేస్తూ విద్యార్థులను ఆకట్టుకుంటున్నారు. చిన్నపాటి మోటార్, స్విచ్చులు, వైర్, టైర్లు, కబోర్డులు, బ్యాటరీలను ఉపయోగించి రిమోట్ కారును తయారుచేస్తూ ఉత్సాహంగా పాఠాలను జీర్ణించుకుంటున్నారు. ప్రాథమిక విద్య రెండవ దశలో పిల్లలకు వర్ణమాలను నేర్పడం, అంకెలూ రంగులను గుర్తించేలా చూడటం, మాతృభాషలో మాట్లాడించడం ముఖ్యం. ఆకృతులను సరిపోల్చడం, ధ్వనులను అనుకరించడం, వేరుపరచడం, డ్రాయింగ్, సంగీతం, నాట్యం, చిత్రలేఖనం వంటివి పరిచయం చేయడంపై దృష్టి సారించాలి. పజిల్స్ పూరించడం, చుక్కలు కలపడం, కథలు చెప్పడం, గీతాలు వల్లె వేయడం, పద్యాలు చెప్పడం వంటి వాటిపై పిల్లలకు మక్కువ పెంచాలి. చదువు పుస్తకాలకు పరిమితం కాకుండా, ఆటపాటల ద్వారా అక్షర జ్ఞానాన్ని, పరిసరాలపై అవగాహనను ఏర్పరచే ప్రయత్నం జరగాలి. ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు నిచ్చెనలా తోడ్పడాలి. అప్పుడే భావితరానికి సరికొత్త ప్రపంచం అందించడానికి వీలవుతుంది. మానవ వనరుల అభివృద్ధిలో ఇదొక సరికొత్త పంథాగా నిలుస్తుంది. మెరుగైన సమాజం ఆవిష్కృతమవడానికి ఆస్కారమేర్పడుతుంది.

# కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ పెరిగితే..
# రేవంత్ పాలనలో ఇరిటేషన్ పెరిగింది: హరీశ్‌రావు



హైదరాబాద్: కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ పెరిగితే.. రేవంత్ పాలనలో ఇరిటేషన్ పెరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు (%ఝతీఱంష్ట్ర ఝశీ%) అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యంగా మారిందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఇలాంటి నిర్బంధాలు, నిరంకుశత్వం చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూళ్ల ముందు పోలీస్ పికెట్ల గురించి ఏనాడైనా విన్నామా అని ప్రశ్నించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నిర్బంధాలు కొనసాగుతున్నాయని చెప్పారు. రేవంత్ రెడ్డి ఊసరవెల్లిలా రంగులు మార్చుతున్నాడని, దుర్భాషా దురంధరుడు అని బిరుదు ఇవ్వాలన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ఏడాది పాలనపై 'ఏడాది పాలన-ఎడతెగని వంచన' పేరుతో బీఆర్ఎస్ ఛార్జిషీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ఏడాది పాలనపై చార్జిషీట్. ప్రజలు, ప్రజా సమస్యలు, ఆరు గ్యారంటీల అమలుపై చార్జిషీట్. కాంగ్రెస్ ఏడాది పాలన ప్రజా పీడిత పాలన. ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రజస్వామ్యం అపహాస్యంగా మారింది. తెలంగాణ ఉద్యమంలోనూ ఇలాంటి నిర్బంధాలు, నిరంకుశత్వం చూడలేదు. స్కూళ్ల ముందు పోలీస్ పికెట్ల గురించి ఏనాడైనా విన్నామా?. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నిర్బంధాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది. మీడియా, సోషల్ మీడియాలపై ఆంక్షలు విధించారు. బీఆర్ఎస్ నాయులు, ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారు. గిరిజన బిడ్డల మీద లాఠీచార్జి చేశారు. తిట్లు, ఒట్లు, పోట్లు ఇదే రేవంత్ పాలన. పోలీసులతోనే పోలీసు కుటుంబాలను కొట్టించారు. ప్రతికూల దృక్పథంతో రేవంత్ పాలన ప్రారంభమైంది. ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం ధమాలైంది. 6 గ్యారంటీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైంది. సీఎం ఛాంబర్‌కు ఎవరూ వెళ్లకుండా ఆంక్షలు విధించారు. దేశంలోనే రేవంత్ ఏడో గ్యారంటీ ప్రజాస్వామ్యం నవ్వులపాలైంది. పదేండ్ల కేసీఆర్ పాలన ఎట్లుండె.. ఏడాది కాంగ్రెస్ పాలన ఎట్లుంది?. రూ.60 కోట్లున్న రాష్ట్ర బడ్జెట్‌ను రూ.3 లక్షల కోట్లకు కేసీఆర్ పంచారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు, నిరుద్యోలు, రైతులు రోడ్డెక్కారు.

అన్ని రంగాల్లో విఫలం..

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ డ్యామేజీ అయింది. ఖమ్మం, మహబూబాబాద్ వరద సహాయక చర్యల్లోనూ ఘోరంగా విఫలమైంది. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాలేదు. వరదల్లో చిక్కుకున్న 8 మంది తమను తాము రక్షించుకున్నారు. వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన తమపై రాళ్ల దాడి చేశారు. శాంతి భద్రతల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం. రాష్ట్రంలో ఆందోళనలు, అలజలు పెరిగిపోయాయి. ముసలోళ్ల నెల పింఛను గుంజుకున్న మదునష్టపు సర్కార్ ఈ కాంగ్రెస్. బస్సుల సంఖ్య పెంచకపోవడంతో ప్రయాణికులు కొట్టుకుంటున్నారు. రేవంత్ అసమర్థ పాలనతో అన్ని రంగాల్లోనూ రాష్ట్రం విఫలమైంది. గచ్చిబౌలి-శంషాబాద్ మెట్రో రైలు రద్దు చేశారు.

అప్పుడు ఇరిగేషన్.. ఇప్పుడు ఇరిటేషన్

విద్యాభరోసా రూ.5 లక్షలు ఇస్తామని మోసం చేశారు. ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను మోసం చేశారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4.26 లక్షల కోట్లు అప్పుచేస్తే.. రేవంత్ సర్కార్ ఏడాదిలోనే రూ.లక్ష కోట్లు అప్పు చేసింది. కాళేశ్వరం నీళ్లు లేకుండానే కోటీ 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని ముఖ్యమంత్రి సహా మంత్రులంతా అబద్ధాలు చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 68 లక్షల మెట్రిక్ టన్నుల వరి పంటనే ఎలా పండింది?. కేసీఆర్ హయాంలో వరి పంట కోటీ 60 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. కేసీఆర్ ఏమీ చేయకుండానే కోటి మెట్రిక్ టన్నుల పంట పెరిగిందా?. కాళేశ్వరం ప్రాజెక్టు సహా అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. మిషన్ కాకతీయలో భాగంగా వేలాది చెరువులు బాగుచేశాం. వేలాది చెక్‌డ్యాములు నిర్మించి నీళ్లు అందించాం. ఏడాదికి 6.5 లక్షల ఎకరాలు కొత్త ఆయకట్టు తీసుకొస్తామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఏడాదిలో 6,500 ఎకరాలైనా కొత్త ఆయకట్టు వచ్చిందా?. పాలమూరు బిడ్డనని చెప్పుకునే నైతిక అర్హత రేవంత్‌రెడ్డికి లేదు. కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ పెరిగింది. రేవంత్ పాలనలో ఇరిటేషన్ పెరిగింది.

అంతా మోసం..

అన్ని పంటలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. బోనస్‌ను బోగస్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడేమో సన్నవడ్లకే బోనస్ మాటమార్చారు. మద్దతు ధరకంటే తక్కువకే రైతులు ధాన్యం అమ్ముకున్నారు. రైతుల ధాన్యం సగం దళారుల పాలైంది. వ్యవసాయ డిక్లరేషన్‌లోని 9 హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు ఇస్తామని మోసం చేశారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇస్తామని మోసం చేశారు. ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ మోసం చేశాడు. నిరుద్యోగుల రెక్కలు విరిచి, డొక్కలో గుద్దించిండు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ అపాయింట్‌మెంట్స్ ఇచ్చాడు. నిరుద్యోగ భృతి నెలకు రూ.4 వేలు ఇస్తామని మోసం చేశారు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్లో జాబులు లేవు. అశోక్ నగర్‌లో నిరుద్యోగులపై రేవంత్ లాఠీచార్జ్‌లు చేయించాడు. రేవంత్ పాలనలో గురుకులాలకు గ్రహణం పట్టింది. పురుగుల అన్నం, గొడ్డుకాలం తినలేకపోతున్నామని విద్యార్థుల ఆందోళనలు. పాముకాట్లు, అనారోగ్యంతో 49 మంది విద్యార్థులు చనిపోయారు. ఈ మరణాలకు రేవంత్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

మురికి కూపాలుగా పల్లెలు

కేసీఆర్ హయాంలో క్రమం తప్పకుండా పల్లెప్రగతి, పట్టణ ప్రగతికి నిధులు ఇచ్చేది. రేవంత్ పాలనలో పల్లెలకు నిధులు రాక మురికి కూపాలుగా మారాయి. హరితహారంలో నాటిన మొక్కలకు నీళ్లు పోసే దిక్కులేదు. హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇండ్లు కూల్చారు. ఇంట్లో ఉన్న పుస్తకాలు తెచ్చుకుంటానని ఓ చిన్నారి అడిగినా కనికరించలేదు. ప్రజలు తిరగబడితే ఇక ఇండ్లు కూలగొట్టమని అంటున్నారు. కూలగొట్టిన ఇండ్లకు ఎవరు నష్టపరిహారం ఇస్తారు?. మూసీ పేరిట రేవంత్‌రెడ్డి లంకెబిందెలు వెతుకుతున్నారు. మూసీ ప్రక్షాళన అనేది మురికి నీళ్లు వచ్చే చోట ప్రారంభించాలి. రేవంత్ మాత్రం ఇండ్ల కూల్చివేతతో ప్రారంభించాడు. భూములు స్వాధీనం చేసుకుని తన అనుయాయులకు కట్టబెట్టు కుట్రలు చేస్తున్నాడు. రూ.16 వేల కోట్లతో ప్రక్షాళన పూర్తయ్యేదానికి రూ.లక్షన్నర కోట్లు ఎందుకు?. రేవంత్ ఏడాది పాలనపై మూసీ బాధితులు ఏడు దోసిళ్ల మన్ను పోస్తున్నారు.

ఊసరవెల్లిలా..

ఊసరవెల్లిలా రంగులు మార్చే రేవంతూ.. లగచర్ల గిరిజన రైతుల దెబ్బకు జడిసి ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ అంటున్నడు. రేవంతఃకి నిజంగా ఉపాధి కల్పనపై చిత్తశుద్ధి ఉంటే.. మా కేటీఆర్ చెప్పినట్టుగా కల్వకుర్తిలో నీకున్న 500 ఎకరాల భూమి ఇవ్వు. కాంగ్రెస్ వస్తే 14 వేల ఎకరాల ఫార్మాసిటీ భూములను రైతులకు తిరిగి ఇస్తానన్నాడు. ఇప్పుడేమో రైతుల నుంచి 30 వేల ఎకరాలు తీసుకుంటానంటున్నడు. రేవంత్ రెడ్డికి ఉన్న 500 ఎకరాలు ఇండస్ట్రియల్ పార్కుకు ఇవ్వాలి. రేవంత్ తన వైఫల్యాలను ప్రతిపక్షాలపైకి నెడుతున్నాడు. నవ్విపోదురుగాక నాకేమిటి సిగ్గు అన్నట్టు అజ్ఞానంగా వ్యవహరిస్తున్నడు. హైదరాబాద్ చుట్టూ మూడు సముద్రాలున్నాయని రేవంత్ అన్నాడు. బాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందన్నాడు. మల్లన్నసాగర్‌లో 14 వేల ఎకరాలు నీట మునిగితే 50 వేల ఎకరాలన్నాడు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఒక్క ఇల్లు కట్టలేదని బొంకాడు.

దుర్భాషా దురంధరుడు..

రేవంత్‌రెడ్డికి దుర్భాషా దురంధరుడు అని బిరుదు ఇవ్వాలి. రేవంత్ ఉన్మాదిలా బూతు మాటలతో రెచ్చిపోతున్నడు. రేవంత్ మాటలు వింటే చిన్న పిల్లలు చెడిపోతారని టీవీలు బంద్‌చేస్తున్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన తెలంగాణ ప్రజలను హతాశుల్ని చేసింది. పదేండ్లలో కేసీఆర్ పెంచిన బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ దిగజార్చాడు. రేవంత్ తన పరువు తీసుకోవడమే కాకుండా రాష్ట్ర పరువు తీస్తున్నాడు. ఏడాది రేవంత్ పాలన తెలంగాణకు తీరని వేదన మిగిల్చింది. ఏడాదిలో తాము ఏం కోల్పోయామో రాష్ట్ర ప్రజలకు తెలిసొచ్చింది.' అని హరీశ్ రావు అన్నారు.

# ఒకే రోజు ఒకే సమయానికి
# రెండు వేరు వేరు తెలంగాణ తల్లి విగ్రహాలు..!



డిసెంబర్ 9%ొ% తెలంగాణ రాజకీయాల్లో బిగ్‌డేగా నమోదు కాబోతోంది. సోనియా గాంధీ పుట్టినరోజును, ఏడాది ప్రజాపాలన సంబురాలకు ముగింపును ఒక్కటిగా చేర్చి.. హెవీవెయిట్ సెలబ్రేషన్స్‌కి మాస్టర్ ప్లాన్ రెడీ చేసుకుంది రేవంత్ సర్కార్. డిసెంబర్ 9న సచివాలయంలో జరిగే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఈ సంబరాల్లో కీలకఘట్టం. కానీ.. ఇక్కడే మదర్ సెంటిమెంట్‌ని తెరమీదికి తీసుకొచ్చి.. తెలంగాణ తల్లి విగ్రహ నమూనాపై తీవ్రమైన అభ్యంతరాలు లేవనెత్తుతోంది బీఆర్ఎస్ పార్టీ. ఈ ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రజాపాలన ఏడాది విజయోత్సవాల ముగింపు సందర్భంగా సర్కార్ నేతృత్వంలో సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరగబోతోంది. అయితే, తెలంగాణలో పోటాపోటీ విగ్రహాలకు వేదిక కానుంది. ఒకే నగరంలో.. ఒకే సమయంలో.. ఒకే రోజు అధికార ప్రతిపక్ష పార్టీలు రెండు వేరువేరు తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించాలని భావిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో కొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంటే%ొ% అదే సమయానికి మేడ్చల్ జిల్లా కార్యాలయంలో కేటీఆర్ పాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని పునరావిష్కరించనున్నారు. అసలు కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరిస్తున్న విగ్రహం సవతి తల్లిదని... అసలైన తెలంగాణ తల్లి విగ్రహం తమది అంటున్నారు బీఆర్ఎస్ నేతలు. తెలంగాణ మహిళా సమాజాన్ని అవమానించే విధంగా రేవంత్ రెడ్డి కొత్త రూపంలో ఓ విగ్రహాన్ని తయారు చేశారని, పక్కనున్న తెలుగు తల్లి విగ్రహం నగలు, కిరీటంతో ఉంటే, తెలంగాణ తల్లి విగ్రహం మాత్రం పేదరికంలో కనబడాల అని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ మాత్రం ఇప్పటివరకు ఉన్న తెలంగాణ విగ్రహం హంగు ఆర్భాటాలతో, నగలు కిరీటాలతో, వడ్డానం పెట్టుకుని ఉండడాన్ని తప్పు పడుతున్నారు. ఈ విగ్రహం ఓ దొరసాని మాదిరిగా ఉందని సామాన్య తెలంగాణ మహిళను గుర్తుచేసేలా కొత్త తెలంగాణ విగ్రహాన్ని మేము రూపొందించమని కాంగ్రెస్ పార్టీ చెబుతుంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పనుల జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పౌంటెయిన్ ఏర్పాటు పనులను కూడా పరిశీలించారు. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవిష్కరించనున్నారు సీఎం రేవంత్. డిసెంబర్ 9న సచివాలయంలో సగటు సామాన్య మహిళను పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నారు. ఇటు అదే సమయానికి బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ పార్టీ కార్యాలయంలో నగలు, వడ్డెనాలు, కిరీటాలతో కూడిన పాత విగ్రహాన్ని ఎనిమిది ఫీట్ల హైట్‌తో ఆవిష్కరించనున్నారు. ఓవైపు భరతమాత ఫోటో, ఒక రాష్ట్రం తెలుగు తల్లి విగ్రహం నగలు కిరీటాలతో ఉంటే తెలంగాణ తల్లి విగ్రహం పేదరికంలో చూపించడం తెలంగాణ మహిళా సమాజాన్ని అవమానించడమే అంటున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం 14 ఏళ్ల ఉద్యమ కాలంలో, 10 సంవత్సరాల ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు ఆమోదించిన విగ్రహం అని.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కొత్తగా విగ్రహాన్ని తీసుకొచ్చి వివాదం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణలో వచ్చే రోజుల్లో ఇదే తరహా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతి చోటా ఆవిష్కరిస్తామంటున్నారు బిఆర్ఎస్ పార్టీ నేతలు. తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో ప్రతిపక్షాల విమర్శలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. బంగారు అభరణాలు, వడ్డానాలు పెట్టి తెలంగాణ తల్లిని గతంలో దొరసానిలాగా.. కవితలాగా తయారు చేశారన్నారు. సబ్బండ వర్గాల ప్రతినిధిగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేశామన్నారు మంత్రి కొండా సురేఖ. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటయ్యే స్థలానికి ఆగస్టు 8న భూమిపూజ చేశారు సీఎం రేవంత్. విగ్రహం చుట్టూ అదనపు హంగులను కూడా ఏర్పాటు చేస్తోంది ప్రభుత్వం. రాత్రి కాగానే లేజర్ లైట్ల వెలుగులు విరజిమ్మేలా విగ్రహం చుట్టూ పెద్ద ఫౌంటైన్ రాబోతోంది. ట్యాంక్ బండ్ పైకి, ఎన్టీఆర్ మార్గ్ లోకి వచ్చే సందర్శకులకు సైతం తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూసేందుకు అనుమతి ఇస్తారు. ఇదంతా అటుంచితే విగ్రహ నమూనాపై మొదలైన వివాదమే ఇప్పుడు హాట్‌టాపిక్..!

## రైతుల కోసం ధరణి కొత్త యాప్, కొత్త చట్టం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



తెలంగాణ : కమిటీ నివేదిక ఆధారంగా ధరణి పోర్టల్‌ను ఎలా ప్రక్షాళన చేయాలో చూస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రైతులకు మంచి జరిగే ప్రతి సూచననూ స్వీకరిస్తామన్నారు. ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు " మా ప్రభుత్వం వచ్చాక ధరణిలో కొన్ని మార్పులు చేశాం. పోర్టల్ నిర్వహణను ఈ నెల ఒకటో తేదీ నుంచి విదేశీ సంస్థ నుంచి ఎన్ఐసీకి మార్చాం. 2020 ఆర్‌వోఆర్ చట్టంలో లోపాలు సరిచేసి 2024 ఆర్‌వోఆర్ చట్టం తెస్తున్నాం. కొత్త చట్టాన్ని రేపటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేస్తాం. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్య ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది" అని అన్నారు. గత ప్రభుత్వం వీఆర్‌వో వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందని, కానీ, రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి ఉండాలని స్థానికులు కోరుకుంటున్నారని చెప్పారు. 2004-2014 మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చిందని మంత్రి పొంగులేటి అన్నారు. అయితే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014- 2023 మధ్య కాలంలో కేవలం 1.52 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మాత్రమే టెండర్లు పిలిచారన్నారు. గత ప్రభుత్వం చేయలేని అభివఅద్ధిని.. చేసి చూపించామని, ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంపైనా భారాస రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలోనే సర్వే వ్యవస్థను కూడా పటిష్ఠం చేస్తామని, ఇందుకోసం 1000 సర్వేయర్ల పోస్టులను భర్తీ చేస్తామని పొంగులేటి తెలిపారు.

## ఇవిఎంలపై ప్రజలకు విశ్వాసం లేదు



ముంబయి : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఇవిఎం)లపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) చీఫ్ శరద్ పవార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు అనుమానాలు ఉన్నాయని, ఇవిఎంలపై వారికి విశ్వాసం లేదని అన్నారు. షోలాపూర్ జిల్లాలోని మర్కడ్వాడి గ్రామంలో ఆదివారం నిర్వహించిన యాంటి ఇవిఎం కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు జరుగుతాయి. కొందరు గెలుస్తారు. కొందరు ఓడిపోతారు. కానీ ఇటీవల మహారాష్ట్రలో ముగిసిన ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం లేదని అన్నారు. ఎన్నికల ఫలితాల విడుదలతో ఇవిఎంలపై వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్‌తో పాటు పలు యూరోపియన్ దేశాలు బ్యాలెట్ విధానంలో ఎన్నికలకు వెళుతున్నాయని, భారత్ మాత్రం ఇవిఎంలను వినియోగిస్తోందని అన్నారు. భారత్ బ్యాలెట్ విధానానికి ఎందకు వెళ్లకూడదని ప్రశ్నించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో ఎలాంటి ఫిర్యాదులున్నా తనకు అందించాలని, వాటిని ఎన్నికల కమిషన్‌కు, రాష్ట్ర సీఎంకు పంపిస్తానని శరద్ పవార్ చెప్పారు. ఇక ఎన్నికల్లో ఈవీఎంలను దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ శనివారం ప్రమాణ స్వీకారం చేసేందుకు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ (ఎంవిఎ) కూటమి ఎమ్మెల్యేలు నిరాకరించిన సంగతి తెలిసిందే.

## సిరియాను విడిచి పారిపోయిన అధ్యక్షుడు అల్ -అస్సద్

రెబల్స్ స్వాధీనమైన డమాస్కస్



డమాస్కస్ : సిరియా అధ్యక్షుడు బషర్ అల్ -అస్సద్ దేశం విడిచి పారిపోయినట్లు ఇద్దరు ఆర్మీ అధికారులు స్థానిక మీడియాకు ఆదివారం తెలిపారు. ఓ ప్రత్యేక విమానంలో డమాస్కస్‌ను వీడినట్లు పేర్కొన్నారు. రాజధాని డమాస్కస్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నామని రెబల్స్ ప్రకటించారు. డమాస్కస్‌లోని ప్రధాన కూడలిలో వేలాది మంది గుమిగూడి 'స్వేచ్ఛ' అంటూ నినాదాలు చేస్తున్న దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. మావారిని విడిపించి, వారి బానిస గొలుసులను తెంపి, సెడ్నాయా జైలులో అన్యాయంగా వారిని బంధించిన 'బానిస యుగం' ముగిసిందన్న వార్తను సిరియన్ ప్రజలతో పంచుకుంటామని రెబల్స్ పేర్కొన్నారు. డమాస్కస్‌లో తుపాకీ కాల్పుల శబ్దం వినిపించిందని, కాల్పులకు గల కారణం తెలియలేదని స్థానికులు తెలిపారు. రెబల్ టెర్రరిస్టులు సెంట్రల్ సిరియాలోని హోమ్స్ నగరాన్ని స్వాధీనం చేసుకున్నాయి. వారం రోజుల్లోనే అలెప్పో, హమా నగరాలను ఉగ్రవాదులు స్వాధీనం చేసుకున్నారు. అస్సద్ 24 ఏళ్ల పాలన ముగిసినట్లు ప్రకటించారు.

## మరో అల్పపీడనం - తెలుగు రాష్ట్రాలకు వర్షాలు



అమరావతి : బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. ఇది క్రమంగా పశ్చిమ వాయువ్య దిశగా కదులుతోందని రానున్న 24 గంటల్లో అల్పపీడనంగా మరింత బలపడే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఈనెల 11వ తేదీ నాటికి శ్రీలంక-తమిళనాడు తీరానికి చేరే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ అంచనా వేస్తోంది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రానున్న రెండు రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. నిన్న రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వానలు కురిశాయి. వర్షాల కారణంగా చలి తీవ్రత కాస్త తగ్గింది. హైదరాబాద్‌లో నిన్నటి నుంచి వాతావరణం మారిపోయింది. మబ్బుపట్టి వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు రోజులు కూడా ఇదే పరిస్థితి వుంటుందని వాతావరణశాఖ తెలిపింది. తెలంగాణలో ఉదయం పూట దట్టమైన పొగమంచు కురుస్తోంది. రాత్రి పూట చలిగాలులు వీస్తున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు కాస్త నెరిగినప్పటికీ చలి తీవ్రత కూడా ఉంటుందని వాతావరణశాఖ తెలిపింది. ఇక ఏపీలో అల్పపీడన ప్రభావం కనిపిస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గత పదిరోజులుగా ఫెంగల్ తుఫానుతో నెల్లూరు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదు అయ్యింది. ఇప్పుడు తాజాగా మరో ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. ఫెంగల్ తుఫాన్ కారణంగా ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వరుసగా భారీ వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. తిరుపతి, తిరుమలలోనూ భారీ వర్షాలు కురిశాయి. తిరుమలలో జలాశయాలు అన్నీ నిండు కుండలా మారాయి. ఇప్పుడు మరోసారి అల్పపీడనం ద్రోణి రానున్న నాలుగు రోజుల్లో కోస్తా జిల్లాలకు భారీ వర్షసూచనతో మరోసారి అధికార యంత్రాంగం అప్రమత్తమవుతోంది. భారీ నష్టాలతో ఇప్పటికే పంటలకు పెద్దమొత్తంలో నష్టం వాటిల్లింది.

# వారెవ్వా! ఏది అడిగినా..

## ఈ జనరేటివ్ ఏఐ టూల్ ఏం చేస్తుందో చూసేయండి!



కృత్రిమ మేధస్సు.. మనిషి జీవితంలో అంతర్లీనంగా మారిపోవడానికి ఇంకా ఎంతో దూరంలో లేదు. ఇప్పటికే అనేక రంగాల్లో ఇది మనిషి అవసరాలను తీరుస్తోంది. అతిత్వరలో ఆపద్బాంధువు అవతారమెత్తబోతోంది. మైక్రోసాఫ్ట్‌వారి కొత్త ఫీచర్ కోపైలట్ విజన్ అందుకు ఒక ఉదాహరణ మాత్రమే!. కోపైలట్.. మైక్రోసాఫ్ట్ కంపెనీ రూపొందించిన జనరేటెడ్ ఏఐ చాట్‌బోట్. చాట్‌బోట్ రూపంలో యూజర్లకు సమాచారాన్ని చేరవేస్తుండడం తెలిసిందే. ఏఐ సాయంతో పనిభారాన్ని తగ్గించడంతో పాటు ఆ పనిని వేగంగా పూర్తి చేసుకోవడానికి ఉపయోగపడుతోంది. అంతేకాదు.. తక్కువ టైంలో నాణ్యమైన కంటెంట్‌ను అందించడంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. అయితే దీనికి నెక్స్ట్ లెవల్‌గా కోపైలట్ విజన్ రాబోతోంది. ఎడ్జ్ బ్రౌజర్‌లో ఓ మూలన నీట్‌గా 'కోపైలట్ విజన్' ఏఐ ఫీచర్‌ను కనిపించనుంది. ఈ టూల్ సాయంతో ఇంటర్నెట్‌లో నేరుగా ఇంటరాక్ట్ అయ్యి.. ఎలాంటి సాయమైనా కోరవచ్చు. ఉదాహరణకు.. మీరు ఏదైనా కొత్త ప్రాంతానికి వెళ్లారు. అక్కడ ఎక్కడ బస చేయాలనే దానిపై మీకు కచ్చితమైన సమాచారం లేదు. ఆ గందరగోళంలో మీరు మీ డివైజ్‌లో వాయిస్ అసిస్టెంట్ ఫీచర్ కోపైలట్ విజన్‌ను సంప్రదించొచ్చు. మీకు ఎంత బడ్జెట్‌లో రూం కావాలి.. ఎలాంటి సౌకర్యాలు ఉండాలి.. ఇలాంటి వివరాలను చెబితే చాలు!. కో పైలట్ విజన్ తన దగ్గర ఉన్న సమాచారాన్ని మొత్తం జల్లెడ పడుతుంది. దానిని మీకు చెబుతూ పోతుంది. తద్వారా మీకు కావాల్సిన పక్కా సమాచారం చేరవేస్తుందన్నమాట. ఇది ఇక్కడితోనే ఆగిపోదు.. రియల్ టైంలో వెబ్ కంటెంట్‌తో ఇంటెరాక్ట్ అయ్యేందుకు కూడా ఈ టూల్ ఉపయోగపడుతుంది. మీరు అడిగే ప్రశ్న రాతలు, ఫొటోలు, వీడియోల రూపకంలో కూడా ఉండొచ్చు. ఉదాహరణకు.. మీ స్మార్ట్ టీవీలోగానీ లేదంటే ల్యాప్‌ట్యాప్‌గానీ ఏదైనా సినిమా చూస్తుంటే అందులో నటీనటుల వివరాలను కూడా కోపైలట్ విజన్‌ను అడగొచ్చు. అప్పుడు అది తన దగ్గర ఉన్న సమాచారం సమీక్షించుకుని.. పూర్తి వివరాలు మీకు తెలియజేస్తుంది. అలాగే సందర్భోచితంగా సాయం కూడా అందిస్తుంది. అంటే షాపింగ్ చేసే టైంలో మీకు కావాల్సిన వివరాల ఆధారంగా ప్రొడక్టును మీకు చెబుతూ చూపిస్తుంది. అంతెందుకు.. సెలవు రోజుల్లో ఏం చేయాలనుకుంటున్నారో చెబితే.. ఆరోజు మీ వెసులుబాటును బట్టి ఎలా ఎక్కడ, గడపొచ్చో కూడా మీకు సలహా ఇస్తుందది. అంటే.. బ్రౌజింగ్ చేసే టైంలో ఇది మరో జత కండ్ల మాదిరి పని చేస్తుందన్నమాట. ఈ ఫీచర్‌ను యాక్టివేట్‌లో ఉంచి ఉపయోగించుకోవాలి. ప్రైవసీ విషయంలో గ్యారంటీ ఇస్తోంది మైక్రోసాఫ్ట్. ఒకసారి సెషన్ ముగిశాక.. మనం అడిగిన సమాచారం.. దానికి కోపైలట్ ఇచ్చిన వివరాలు ఆటోమేటిక్‌గా డిలీట్ అయిపోతాయి. ప్రస్తుతానికి ఈ ఫీచర్‌ను అమెరికాలో కోపైలట్ ల్యాబ్స్ ప్రోగ్రాం కింద కోపైలట్ సబ్‌స్క్రయిబర్స్‌కు అందజేస్తోంది. ఎడ్జ్‌బ్రౌజర్‌లో ఉన్న ఈ టూల్‌ను.. త్వరలో మిగతా విస్తరించే ఆలోచనలో మైక్రోసాఫ్ట్ ఉంది. అప్పుడు యూజర్ల నుంచి ఫీడ్‌బ్యాక్ ద్వారా లోటుపాట్లను సరిదిద్దుకుని మరింత మెరుగైన సేవలు అందిస్తుందట. ఎందెందు వెతికినా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ జాడ కనిపిస్తున్న కాలంలో మైక్రోసాఫ్ట్ అడుగు గేమ్‌ఛేంజర్ అనే చెప్పొచ్చు. ఈ ప్రయత్నంతో.. మిగతా కంపెనీలు పోటీగా కోపైలట్ విజన్ తరహా జనరేటెడ్ ఏఐ సేవలను అందించే అవకాశం లేకపోలేదు.

# చిత్తడి నేలలో పుత్తడి పక్షులు

### అతిథి పక్షులకు పుట్టినిల్లు పులికాట్ సరస్సు

### ప్రకృతి అందాల హరివిల్లు 'ప్రళయ కావేరి'

### పర్యాటకులకు కనువిందు



సూళ్లూరుపేట: నిండా నీళ్లతో కళకళలాడుతున్న పులికాట్ సరస్సులో అతిథి పక్షులు సందడి చేస్తున్నాయి. దేశంలోనే రెండో అతి పెద్ద సరస్సుగా పేరొందిన పులికాట్ సరస్సు అసలు పేరు ప్రళయ కావేరి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సరస్సు జలకళ సంతరించుకున్న వేళ.. ఎవరో పిలిచినట్టుగా రంగు రంగుల విహంగాలు సుదూర తీరాల నుంచి వచ్చి వాలిపోతున్నాయి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నడుమ దాదాపు 250 చ.కి.మీ. వైశాల్యంలో సరస్సు వ్యాపించి ఉంది. వర్షాకాలంలో ఇది 460 చ.కి.మీ. వరకు పెరుగుతుంది. ప్రస్తుతం స్వర్ణముఖి, కాళంగి నదులతోపాటు పాముల కాలువ, కరిపేటి కాలువ, దొండ కాలువ, నెర్రి కాలువలు జోరుగా ప్రవహిస్తుండడంతో పులికాట్ సరస్సులోకి భారీగా నీరు చేరుతోంది.

### అతిథి పక్షుల ఆవాసాలుగా గ్రామాలు



సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నేలపట్టు, వెదురుపట్టు, శ్రీహరికోట, తడ తదితర ప్రాంతాల్లోని గ్రామాలన్నీ అతిథి పక్షులకు ఆవాసాలుగా మారాయి. ఇక్కడి చెట్లపై వలస పక్షులు గూళ్లు కట్టుకుని శీతాకాలమంతా ఇక్కడే ఉండిపోతాయి. గుడ్లుపెట్టి.. పిల్లలను పొదిగి.. అవి పెద్దవయ్యాక మార్చి, ఏప్రిల్ నెలల్లో తిరిగి విదేశాలకు పయనమవుతాయి. పక్షులు ఇక్కడ ఉన్నన్ని రోజులు పులికాట్ సరస్సును ఆహార కేంద్రంగా వినియోగించుకుంటాయి.

### సందర్శకుల సందడి

పులికాట్ సరస్సుకు వలస పక్షుల రాక మొదలవడంతో సూళ్లూరుపేట-శ్రీహరికోట రోడ్డు వెంబడిగల చెట్లన్నీ కళకళలాడుతున్నాయి. వీటిని వీక్షించేందుకు పర్యాటకుల తాకిడి మొదలైంది. పక్షులను తమ కెమెరాల్లో బంధించేందుకు సందర్శకులు, బర్డ్ వాచర్స్ ఈ ప్రాంతంలోనే విడిది చేస్తున్నారు.

### 152 రకాల పక్షుల రాక

ఏటా పులికాట్ సరస్సుకు సుమారు 152 రకాల విహంగాలు సైబీరియా, నైజీరియా, రష్యా, పాకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, చైనాతో పాటు పలు యూరోపియన్ దేశాల నుంచి వలస వస్తుంటాయి. ఆ దేశాల్లో మంచు, చలి ఎక్కువగా ఉండటం వల్ల ఇక్కడికి వలస వస్తుంటాయి. శీతాకాలంలో ఇక్కడి వాతావరణం సమశీతోష్ణ స్థితి ఉండటంతో పులికాట్‌కు సరస్సుకు నీళ్లు చేరగానే పక్షులు వాలిపోతుంటాయి. పులికాట్ సరస్సుకు ఫ్లెమింగోలతో పాటు పెలికాన్స్, ఎర్రకాళ్ల కొంగలు, నారాయణ పక్షులు, నత్తగుల్ల కొంగలు, నీటికాకులు, తెల్ల కంకణాయిలు, నల్ల కంకణాయిలు, శబరి కొంగలు, నీళ'్లి కోడి, బ్లాక్ వింగ్డ్ స్టిల్ట్, పాము మెడ పక్షి, తెల్ల పరజలు భారీగా వస్తుంటాయి. చుక్కమూతి బాతులు, తెడ్డుముక్కు బాతులు వంటి బాతు జాతులే 20 రకాల వరకు ఇక్కడకు వస్తుంటాయి. సీగల్స్, ఇంకా పేరు తెలియని కొన్ని పక్షి జాతులు సైతం ఇక్కడకు వస్తున్నాయి. స్వదేశీ పక్షులు, స్వాతి కొంగలతోపాటు పలు కొంగజాతులు ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకున్నాయి.

### ఉప్పలపాడులో కిలకిల

రకరకాల విదేశీ పక్షుల రాకతో గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, ఉప్పలపాడులోని వలస పక్షుల విడిది కేంద్రం సందడిగా మారింది. ఈ కేంద్రంలో గూడ బాతులు (పెలికాన్స్), ఎర్రకాళ్ల కొంగలు (పెయిడెంట్ స్టార్స్), నత్తగుల్ల కొంగలు (ఓపెన్‌బిల్) పచ్చటి చెట్లపై గుంపులు గుంపులుగా సేదతీరుతూ చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

# లద్దాఖ్‌లో 'క్వాంటమ్' ఎర్త్ స్టేషన్

### అనువైన ప్రాంతంగా గుర్తించిన సైంటిస్టులు

ఉపగ్రహ ఆధారిత క్వాంటమ్ సమాచార ప్రసారాల సాంకేతికతపై భారత్ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. కమ్యూనికేషన్లలో అత్యధిక నాణ్యత, భద్రత కోసం క్వాంటమ్ టెక్నాలజీని వాడుకోవాలని నిర్ణయించింది. సంప్రదాయ శాటిలైల్ కమ్యూనికేషన్ల కంటే శాటిలైట్ ఆధారిత క్వాంటమ్ కమ్యూనికేషన్లు విశిష్టమైనవి. సంప్రదాయ విధానాల్లో అయితే మెగాహెర్జ్(ఎంహెచ్‌జెడ్), గిగాహెర్జ్(జీహెచ్‌జెడ్) ఫ్రీక్వెన్సీల్లో సమాచార మార్పిడి జరుగుతుంది. క్వాంటమ్ కమ్యూనికేషన్లలో మాత్రం టెరాహెర్జ్(టీహెచ్‌జెడ్) ఫ్రీక్వెన్సీ ఉపయోగిస్తారు. దీంతో డేటా మార్పిడి సామర్థ్యం ఎన్నో రెట్లు పెరుగుతుంది. క్వాంటమ్ ప్రసారాల రంగంలో తదుపరి పరిశోధనలకు గాను గ్రౌండ్ స్టేషన్ ఏర్పాటు కోసం రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఆర్ఆర్ఐ) సైంటిస్టులు అన్వేషణ ప్రారంభించారు. అడ్వాన్స్‌డ్ అబ్జర్వేటరీ కేంద్రాలైన లద్దాఖ్‌లోని హన్లే గ్రామంలో ఉన్న ఇండియన్ ఆస్ట్రానామికల్ అబ్జర్వేటరీ(ఐఏఓ), రాజస్తాన్‌లోని మౌంట్ అబూ అబ్జర్వేటరీ, నైనిటాల్‌లోని ఆర్యభట్ట ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అబ్జర్వేషనల్ సైన్సెస్(ఏఆర్ఐఈఎస్)ను పరిశీలించారు. ఆయా కేంద్రాల్లోని ఓపెన్-సోర్స్ డేటాను విశ్లేషించారు. క్వాంటమ్ సంకేతాలను అంతరిక్షంలోకి పంపించడానికి హన్లేలోని ఇండియన్ ఆస్ట్రానామికల్ అబ్జర్వేటరీ సరిగ్గా సరిపోతుందని తేల్చారు. ఇక్కడే ఎర్త్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. హన్లే గ్రామం సముద్ర మట్టానికి అత్యంత ఎత్తులో ఉన్న ఎడారి ప్రాంతం.



ఇక్కడ పొడి వాతావరణం ఉంటుంది. నీరు ఆవిరయ్యే రేటు తక్కువ. క్వాంటమ్ టెక్నాలజీపై పరిశోధనలకు ఈ ప్రాంతం చాలా అనువుగా ఉంటుందని గుర్తించారు. ప్రభావవంతమైన శాటిలైట్ కమ్యూనికేషన్ సిస్టమ్స్ ఏర్పాటుకు క్వాంటమ్ సంకేతాలను భూవాతావరణం గుండా ఎలాంటి ఆటంకాలు లేకుండా అంతరిక్షంలోకి పంపించడం అత్యంత కీలకం. అందుకు ఇండియన్ ఆస్ట్రానామికల్ అబ్జర్వేటరీ సరిగ్గా సరిపోతుందని సైంటిస్టులు చెబుతున్నారు. క్వాంటమ్ సిగ్నల్స్‌ను ప్రాథమికంగా క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థల్లో ఉపయోగిస్తారు. ఇందులో అత్యంత సూక్ష్మమైన ఫో టాన్లు, ఎలక్ట్రాన్లు, అణువుల ద్వారా సమాచార మార్పిడి జరుగుతుంది కాబట్టి నాణ్యత అత్యున్నత స్థాయిలో ఉంటుంది. డేటా సెక్యూరిటీ విషయంలో క్వాంటమ్ టెక్నాలజీ పాత్ర నానాటికీ పెరుగుతోందని నిపుణులు పేర్కొంటున్నారు. భవిష్యత్తులో అత్యాధునిక క్వాంటమ్ టెక్నా లజీ ప్రాజెక్టులకు ఇండియా కేంద్రస్థానంగా మా రుతుందని, ఇక్కడున్న భౌగోళిక వైవిధ్యమే అందుకు కారణమని చెబుతున్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## అమ్మో అంత వేగమా..? సిరాజ్..
## గులాబీ బంతి.. 181 కిలోమీటర్లు

అసలే ఆస్ట్రేలియా పిచ్ లు.. పేస్ బౌన్స్ కు పేరొందిన ఆడిలైడ్ మైదానం.. పైగా గులాబీ బంతితో డే-నైట్ టెస్టు.. ఇంకేం.. బంతి సర్రున దూసుకెళ్తోంది.. బౌలర్ చేతినుంచి బయటకు వచ్చిందే ఆలస్యం.. బ్యాట్స్ మన్ కళ్లుగప్పి మాయచేస్తోంది. కొన్నిసార్లు వదిలేసే అవకాశం కూడా లేకుండా బ్యాట్ ను ముద్దాడుతూ ఔట్ చేస్తోంది. ఇదే క్రమంలో టీమ్ ఇండియా ప్రధాన పేసర్ మొహ్మద్ సిరాజ్ ఓ అరుదైన సందర్భంలో చిక్కుకున్నాడు.

ఇది వరల్డ్ రికార్డు

ఐదు టెస్టుల సిరీస్ లో భాగంగా ఆడిలైడ్ లో ఆస్ట్రేలియాతో రెండో టెస్టులో తలపడుతోంది టీమ్ ఇండియా. ప్రత్యర్థి తొలి ఇన్నింగ్స్ 25వ ఓవర్లో ఓ సంఘటన చోటుచేసుకుంది. సిరాజ్ ఆఫ్ స్టంప్ అవతల వేసిన బంతిని ఆసీస్ బ్యాట్స్ మన్ లబుషేన్ డీప్ బ్యాక్ వర్డ్ పాయింట్ దిశగా బౌండరీ కొట్టాడు. అయితే, ఈ బంతి వేగాన్ని స్పీడ్ గన్ 181.6 కిలోమీటర్లుగా చూపింది. దీంతో ఇదేందిది అని అంతా అవాక్కయ్యారు.

స్పీడ్ గన్ గమ్మత్తు..

సిరాజ్ సాధారణ వేగం 135 కిలోమీటర్లు. అప్పుడప్పుడు గరిష్ఠ వేగం 142 కిలోమీటర్లు దాటుతోంది. దీంతోనే తాజా 181.6 కిలోమీటర్ల వేగం సోషల్ మీడియాలో వైరల్ అయింది. కానీ, దీనికి కారణం సాంకేతిక తప్పిదం. అయితే, ఇదే మొదటిసారే కాదు.. భారత వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ కూ ఈ అనుభవం ఎదురైంది. ఓ బంతి 201 కిలోమీటర్లు, 208 కిలోమీటర్లు వేగం అని స్పీడ్ గన్ చూపించింది. ఐర్లాండ్ తో 2022లో జరిగిన మ్యాచ్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. అప్పుడు కూడా స్పీడ్ గన్ పొరపాటే. దీంతో అభిమానులు సోషల్ మీడియాలో మీమ్స్ తో హంగామా చేస్తున్నారు.

అసలు గరిష్ఠ వేగం ఎంత..?

ప్రపంచ క్రికెట్ లో అత్యంత వేగవంతమైన బంతి పాకిస్థాన్ పేసర్ షోయబ్ అక్తర్ ది. 2003 వన్డే ప్రపంచ కప్ లో ఇంగ్లాండ్ తో మ్యాచ్ లో అక్తర్ గంటకు 161.3 కిలోమీటర్ల వేగంతో బంతి విసిరాడు.

## 3వ స్థానికి డౌన్.. డబ్ల్యూటీసీ ఫైనల్..
## టీమ్ ఇండియాకు ఇక కష్టమే?

ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ (డబ్ల్యూటీసీ)లో వరుసగా మూడోసారి ఫైనల్ చేరాలన్న టీమ్ ఇండియా ప్రయత్నం నెరవేరేలా లేదు. న్యూజిలాండ్ చేతిలో స్వదేశంలో ఎన్నడూ లేని విధంగా 0-3తో పరాజయం పాలుకావడంతో పాటు ఆస్ట్రేలియాతో గులాబీ బంతితో రెండో టెస్టులో దారుణ ఓటమి మరింత దెబ్బకొట్టింది.

హ్యాట్రిక్ చేజారినట్టే?

డబ్ల్యూటీసీ ఫైనల్ లో రెండుసార్లు (ఒకసారి న్యూజిలాండ్, మరోసారి ఆస్ట్రేలియా) ఓడిన టీమ్ ఇండియాకు మూడోసారి కచ్చితంగా మెరుగైన అవకాశాలున్నాయి. కానీ, న్యూజిలాండ్ చేతిలో క్లీన్ స్వీప్ దెబ్బకొట్టింది. అయితే, తాజాగా ఆస్ట్రేలియాతో సిరీస్ లో మొదటి టెస్టును గెలవడంతో పరిస్థితి కాస్తమెరుగైంది. అయితే, అడిలైడ్ లో జరిగిన రెండో టెస్టులో 10 వికెట్ల తేడాతో ఓడిపోవడం చేటు చేసింది. దీంతో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి దిగజారింది. ఆస్ట్రేలియా టాప్ లోకి వచ్చింది. రెండో స్థానంలో దక్షిణాఫ్రికా కొనసాగుతోంది. శ్రీలంక, ఇంగ్లండ్ 3, 4 స్థానాల్లో ఉన్నాయి. మార్చి నాటికి టాప్-2 జట్లు ఫైనల్స్ చేరతాయి. పింక్ బాల్ తో జరిగిన అడిలైడ్ టెస్టుకు ముందు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ 61.11 శాతంతో తొలి స్థానంలో ఉంది. ఈ మ్యాచ్ ఓటమితో పాయింట్ల శాతం 57.59 శాతానికి తగ్గింది. ఆస్ట్రేలియా పాయింట్లు 57.69 శాతం నుంచి 60.71 శాతానికి పెరిగాయి. దక్షిణాఫ్రికా (59.26 శాతం), శ్రీలంక (50 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. న్యూజిలాండ్ (44.23)పై విజయంతో ఇంగ్లండ్ (45.24 శాతం) ఐదో స్థానంలోకి దూసుకొచ్చింది.

ఆస్ట్రేలియాలో టీమ్ ఇండియా మరో మూడు టెస్టులు ఆడాల్సి ఉంది. వీటి అన్నిట్లో నెగ్గినా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరడం అనుమానమే.





## 147 ఏళ్లు.. 5 లక్షల రన్స్..
## చరిత్రలో ఇంగ్లండ్ టెస్టు క్రికెట్ రికార్డు

క్రికెట్ అంటే టెస్టు క్రికెటే.. మధ్యలో వన్డేలు వచ్చినా.. ఇప్పుడు టి20ల యుగం నడుస్తున్నా.. సంప్రదాయ ఫార్మాట్ అయిన టెస్టుల్లో రాణించిన ఆటగాళ్లే చరిత్రలో నిలిచిపోతారు. ఇక క్రికెట్ కు పుట్టిల్లు ఇంగ్లండ్ అనే సంగతి తెలిసిందే. అసలు బ్రిటిష్ వాళ్లు పాలించిన దేశాల్లోనే క్రికెట్ ఉంది. మిగతా దేశాల్లో అంతంతమాత్రమే. / నెమ్మదైన టెస్టు నుంచి బజ్ బాల్ టెస్టులు, వన్డేలు, టి20లు అన్నిట్లోనూ ఇంగ్లండ్ అనేక ప్రయోగాలు చేసింది. టెస్టులను నిదానంగా ఆడాలన్నా పద్ధతిని బద్దలుకొట్టింది. బజ్ బాల్ అంటూ నాలుగైదేళ్లుగా టెస్టులను వన్డేలా తరహాలో ఆడుతోంది. ఈ క్రమంలో రికార్డుల మీద రికార్డులు నెలకొల్పుతోంది. ఒక్క రోజులో 400 పరుగులను అలవోకగా సాధిస్తోంది. 5 లక్షల పరుగులు కొట్టేసింది టెస్టు క్రికెట్ లో తాజాగా ఇంగ్లండ్ అరుదైన రికార్డు అందుకుంది. ఈ ఫార్మాట్ లో ఐదు లక్షల పరుగులు చేసిన తొలి జట్టుగా నిలిచింది. ఇప్పటికి టెస్టు క్రికెట్ మొదలై 147 ఏళ్లు. అదికూడా తొలి మ్యాచ్ ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్యనే జరిగింది. మొత్తమ్మీద ఇంగ్లండ్ 1,081 టెస్టులు ఆడింది. 1082వ టెస్టును న్యూజిలాండ్ తో ఆడుతోంది. ఇందులోనే 5 లక్షల మార్క్ ను చేరింది. ఈ మ్యాచ్ లో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ లో 378/5 స్కోరుతో ఉంది. ఏకంగా 533 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్ లో న్యూజిలాండ్ ను 125కే ఆలౌట్ చేసింది. ఇంగ్లండ్ 280 పరుగులు చేసింది. దీంతోపాటు ఇంగ్లండ్ బ్యాట్స్ మన్ హారీ బ్రూక్ వరుసగా రెండో సెంచరీ కొట్టాడు. కాగా, ఇప్పటికే ఈ మూడు టెస్టుల సిరీస్ లో తొలి మ్యాచ్ లో ఇంగ్లండ్ గెలిచింది. టెస్టుల్లో ఇంగ్లండ్ తో తొలి టెస్టు ఆడిన ఆస్ట్రేలియా ఇంకా 70 వేల పరుగుల వెనుకే ఉంది. ఆస్ట్రేలియా 4,28,868 పరుగులు చేయగా.. ఇండియా 2,78,751 పరుగులతో ఉంది.

## పిల్లాడు.. కుర్రాళ్ల మ్యాచ్ లో అదరగొట్టాడు.. ఫైనల్ చేర్చాడు..

వైభవ్ సూర్యవంశీ.. భారత క్రికెట్ లో ఇటీవల మార్మోగుతున్నపేరు. అటు ఇటుగా 12 ఏళ్లకే రంజీ ట్రోఫీ అరంగేట్రం చేసిన ఈ బిహారీ బాలుడు.. వచ్చే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసినా ఆశ్చర్యం లేదు. ఎందుకంటే గత నెలలో జరిగిన మెగా వేలంలో వైభవ్ ను ఆ ఫ్రాంచైజీ రూ.1.10 కోట్లకు తీసుకుంది. అదే జరిగితే టీనేజీ మొదట్లోనే (13 ఏళ్లకు) అంతర్జాతీయ ఆటగాళ్లతో కలిసి ఆడిన రికార్డును సాధిస్తాడు. పాకిస్థాన్ పై విఫలమైనా.. 13 ఏళ్ల వైభవ్ కొద్ది రోజుల కిందట ఆస్ట్రేలియా అండర్ 19 జట్టుతో జరిగిన సిరీస్ లో ఆడాడు. ఇప్పుడు అండర్ 19 ఆసియా కప్ లోనూ పాల్గొంటున్నాడు. అయితే, తొలుత పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 1 పరుగు మాత్రమే చేశాడు. 281 పరుగుల భారీ టార్గెట్ తో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై ఛేదనకు దిగిన సమయంలో వైభవ్ పై ఎన్నో ఆశలున్నాయి. కానీ, అతడు విఫలమయ్యాడు. దీంతో జట్టు కూడా ఓటమిపాలైంది. అయితే, ఆ తర్వాత జపాన్ (23), యూఏఈ (76 నాటౌట్)లపై రాణించాడు.



లంక మీద దుమ్మురేపాడు.. ఆసియా కప్ సెమీఫైనల్లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్ లో ఇక వైభవ్ సూర్యవంశీ (67బీ 36 బంతుల్లో 6ఐ4, 5ఐ6) చెలరేగాడు. ఎడాపెడా ఫోర్లు, సిక్స్ లతో పరుగుల వేట కొనసాగించాడు. దీంతో ఏడు వికెట్ల తేడాతో శ్రీలంకను భారత్ ఓడించి ఫైనల్ చేరింది. అండర్-19 ఆసియా కప్ వన్డే టోర్నీలో వైభవ్ టి20 తరహాలో ఆడాడు. టార్గెట్ 174 పరుగులు కాగా.. అతడి ధాటికి భారత్ 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 21.4 ఓవర్లలోనే గెలిచేసింది. రెండో ఓవర్లోనే మూడు సిక్సర్లు, ఫోర్ తో వైభవ్ దూకుడు చూపాడు. మరో ఓపెనర్ ఆయుష్ మాత్రె (34బీ 28 బంతుల్లో 7ఐ4) డా రాణించాడు. ఈ జోడీ తొలి వికెట్ కు 8.3 ఓవర్లలోనే 91 పరుగులు చేసింది. ఆయుష్ ఔటయ్యాక వైభవ్ మరింత దూకుడు చూపాడు. వరుసగా రెండో హాఫ్ సెంచరీ చేశాడు. ఫైనల్ పాక్ తోనేనా? లీగ్ దశలో భారత్ ను ఓడించిన పాకిస్థాన్ పై ప్రతీకారం తీర్చుకునే అవకాశం వస్తుందా? అదీం అండర్-19 ఆసియా కప్ ఫైనల్లోనేనా? దీనికి చాన్సు లేదు. ఎందుకంటే.. మొదటి సెమీఫైనల్లో పాకిస్థాన్ ను బంగ్లాదేశ్ ఓడించింది. పాక్ 116 పరుగులకే ఆలౌట్ కాగా.. బంగ్లా 21.1 ఓవర్లలోనే 120 పరుగులు చేసి గెలిచింది.



# సన్నజాజి తీగలా ఖుషీ ఖుషీగా



చూడగానే సన్నజాజి తీగలా కనిపిస్తోంది..! ఎవరు ఈ ముద్దుగుమ్మ? అంటారా.. అతిలోక సుందరి శ్రీదేవి రెండో కుమార్తె ఖుషీ కపూర్. జాన్వీకపూర్ సోదరి. అక్కా చెల్లెళ్లు ఇద్దరూ సెలబ్రిటీ ప్రపంచంలో ఎంతో యాక్టివ్ గా ఉంటారన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా జాన్వీ పెద్ద స్టార్ గా ఎదిగేస్తుండగా, ఖుషీ కపూర్ ఆరంభ దశలో ఉంది. %-%ది ఆర్చీస్%-% తర్వాత తదుపరి భారీ సినిమాతో అభిమానుల ముందుకు రానుంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు ఖుషీ కపూర్ నిరంతర ఫోటోషూట్లు అంతర్జాలంలో వేడి పెంచుతున్నాయి. తాజాగా నటవారసురాలు ఖుషి చీరకట్టులో ఎంతో స్టైలిష్గా అందంగా కనిపించింది. సన్నజాజి తీగలా చీరలో హొయలు పోతున్న వైనం అందరినీ ఆకర్షించింది. ఖుషి ఒడ్డు పొడుగు ఉన్న అమ్మాయి. తన పొడుగు కాళ్ల సొగసును ఈ చీర మరింతగా ఎలివేట్ చేస్తోందని అంగీకరించాలి. మినిమల్ మేకప్ తో ఖుషి చీర లుక్కు ఎంతో అందంగా కుదిరింది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ది ఆర్చీస్ లో ఖుషీ కపూర్ ప్లాస్టిక్ బొమ్మలా కనిపించిందని, తనకు నటన రాదు అని విమర్శలొచ్చాయి. దానికి ఒక అభిమాని స్పందిస్తూ.... ఆమె శ్రీదేవి కూతురంటే ఎందుకు నమ్మలేకపోతున్నారు? నటన అనేది ఒక నైపుణ్యం, కొందరికి సహజమైన ప్రవృత్తి.. వారి నుంచి నటనా నైపుణ్యాన్ని వెలికి తీయడం సులభమే. అయితే ఇది నైపుణ్యం సాధించడానికి అభ్యాసం లాంటిది.. నటీమణులకు గౌరవం అవసరం. .. అని ఒక నెటిజన్ అభిప్రాయపడ్డారు. నైపుణ్యం అనేది పూర్వీకుల నుండి అందుకునే జన్యుశాస్త్రం కాదు. స్టార్ కిడ్ని వారి తల్లిదండ్రులతో పోల్చడం సరికాదు. %-%సినిమా నా రక్తంలో ఉంది%-% వంటి పదాలను ఉపయోగించినా కానీ... ఎవరికి వారు నిరూపించుకోవాల్సి ఉంటుంది.



# గర్ల్ ఇన్ బ్లూ.. బ్రాండెడ్ కిల్లర్ పాండే!




డిజైనర్ ఫ్రాక్ లో ఒకదానికొకటి భిన్నంగా తనను తాను ఎలివేట్ చేసుకుంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ఈ అద్భుతమైన ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. అనన్య పాండే కేవలం ఒక అంబాసిడర్ .. బ్రాండ్ #ONLYThingIWantIsEverything దుస్తుల ప్రచారంలో కనిపించింది. బాటమ్‌లు, జాకెట్‌లు, జీన్స్, బ్లేజర్‌లు, షర్టులు, స్కర్టులు , టాప్‌లు మాత్రమే ఉన్నాయి.. అంటూ ప్రచార హంగామా షురూ చేసింది. కేవలం ఒకే తరహా ఫ్యాషన్ సెన్స్ తో స్థిరపడకూడదనే జెన్ -%‌% వైఖరిని ఈ ప్రచారం హైలైట్ చేస్తుంది. అనన్య పాండే నటించిన ఒ%‌హాచీ%‌% థింగ్ ఐ వాంట్ ఈజ్ ఎవ్రీథింగ్ ప్రచార వీడియో ఇటీవల వైరల్ గా మారుతోంది. %‌ూశ్రీంశీ =ఘుం% - అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే సంగీత దర్శకుడు ఎవరు? అనన్య ప్రస్తుతం %-%కాల్ మీ బే%-% రెండవ సీజన్ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. కరణ్ సింగ్ త్యాగి దర్శకత్వంలో లాయర్ సి శంకరన్ నాయర్ బయోపిక్ లోను అనన్య నటిస్తోంది. కొన్ని వారాల క్రితం.. %-%చాంద్ మేరా దిల్%-% అనే చిత్రంలో నటిస్తున్నట్టు అనన్య వెల్లడించింది.




లైగర్ బ్యూటీ అనన్య పాండే వ్యక్తిగత జీవితం తెరిచి ఉంచిన పుస్తకం. ఆదిత్యారాయ్ కపూర్ నుంచి విడిపోయిన తర్వాత ఈ భామ ఇటీవల పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారించింది. నటిగా ఒక్కో సినిమాతో మంచి పేరు తెచ్చుకుంటున్న అనన్య ఇటీవలే పాపులర్ దుస్తుల బ్రాండ్ కి ప్రచారకర్తగా ఎంపికైంది. / బ్రాండ్ ప్రచారకర్త అనన్య పాండే లేటెస్ట్ ఫోటోషూట్ యువహృదయాలను కొల్లగొడుతోంది. రకరకాల డిజైనర్ దుస్తుల్లో ఈ బ్యూటీ కిల్లర్ ఫోజులతో మతులు చెడగొడుతోంది. బ్లూ డెనిమ్స్ లో వెరైటీ డిజైన్స్ తో కిల్ చేసిన అనన్య.. దానికి పూర్తి కాంట్రాస్ట్ కలర్ స్కర్టులతోను మైమరిపించింది. ఐదారు భిన్నమైన దుస్తుల్లో అనన్య ఫోజులు దేనికదే ప్రత్యేకం. బ్లూ కలర్ డెనిమ్స్ లో కనిపించిన అనన్య బ్లూ బ్యాక్ గ్రౌండ్ ఫోటోషూట్ తో చాలా యూనిక్ గా కనిపించింది. డార్క్ బ్లూ ఫ్రాక్.. వైట్ అండ్ బ్లాక్ జీబ్రా లుక్... థై హై

# రెడ్ హాట్ లో హీటెక్కించిన హాట్ బ్యూటీ!

బాలీవుడ్ హాట్ బ్యూటీ సంజీదా షేక్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీలో చాలా కాలంగా కొనసాగుతుంది. సినిమాలతో పాటు, వెబ్ సిరీస్ లు, ఐటం పాటలు, మ్యూజిక్ వీడియోస్ ఇలా వచ్చిన ఏ అవకాశాన్ని విడిచి పెట్ట కుండా కెరీర్ ని కొనసాగిస్తుంది. ఇటీవల రిలీజ్ అయిన %-%ది డైమండ్ బజార్%-% వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల్ని అలరిం చింది. వహీదా పాత్రలో బాగా కనెక్ట్ అయింది. ఆ పాత్ర అమ్మడి కెరీర్ కి ఓ ఐకానిక్ రోల్ అని చెప్పొచ్చు. ఈ సిరీస్ తో దేశమంతా బాగా ఫేమస్ అయింది. అలాగే అమ్మడు సోషల్ మీడియాలోనూ అంతే యాక్టివ్ గా ఉంటుం ది. ఎప్పటి కప్పుడు హాట్ ఫోటోలతో కుర్రకారును అలరిస్తుంది. బాలీవుడ్ లో మిగతా భామలు కంటే భిన్నమైన తీరు ఆకట్టుకుంటుంది. తాజాగా సంజీదా మరో హీటెక్కించే ఫోటోతో అంతర్జాలంలోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలో రెడ్ అండ్ మల్టీకర్ డిజైన్ ఔట్ ఫిట్ లో సెగలు పుట్టిస్తుంది. ఎరుపు రంగు బ్లౌజ్ పై మల్టీ కలర్ వేర్ ధరించింది. అమ్మడి పాల నురుగుల సౌందర్యంలో మరింత షైనింగ్ అవుతుంది. అమ్మడి కలర్ కి పర్ఫెక్ట్ ఔట్ ఫిట్ సెట్ అయింది. దీంతో సంజీదా వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. బెడ్ పై పడుకుని ల్యాండ్ లైన్ లో మాట్లాడుతున్నట్లు ఓ భంగమలో ఫోజు ఇచ్చింది. మరోపిక్ లో కాపీ కప్ తో అలరించింది. ఇంకా కుర్రకారును కిర్రెక్కించే భంగిమలెన్నో. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నెటిజనులు ఎవరి స్టైల్లో వారు కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇక అమ్మడి కెరీర్ సంగతి చూస్తే ప్రస్తుతానికి చేతిలో కొత్త అవకాశాలేవి లేవు. %-%డైమండ్ బజార్%-% తర్వాత కొత్త వెబ్ సిరీస్ లేవీ కమిట్ అవ్వలేదు. ఐదేళ్లంగా ఐటం పాటల్లోనూ అవకాశాలు రాలేదు. చివరిగా చాహో హై తుజుకో అనే మ్యూజిక్ వీడియో చేసింది. అది విడుదలై రెండేళ్లు గడుస్తుంది.



# సోనాల్ కిల్లింగ్ లుక్ వైరల్!



బోయపాటి సినిమాలతో పాపులరైంది సోనాల్ చౌహాన్. బ్యాక్ టు బ్యాక్ బాలయ్య-బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించి నందమూరి అభిమానులకు చేరువైంది. నటించినవి పెద్ద సినిమాలే అయినా కానీ ఎందుకనో సోనాల్ కి ఆ తర్వాత ఇక్కడ ఆశించిన అవకాశాలు రాలేదు. సక్సెస్ ఉన్నా ఏదీ ఆశించినట్టు జరగలేదు. అటుపై టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి వెళ్లింది. డాలీవుడ్ అనే కొత్త పరిశ్రమలో ప్రయత్నించింది. అయినా అక్కడా ఫలితం శూన్యం. చివరిసారిగా ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో అవకాశం కల్పించడం ఆశ్చర్యపరిచింది. దర్ద్ పేరుతో రూపొందుతున్న ఈ చిత్రంలో సోనాల్ కథానాయికగా నటిస్తోంది. ఇందులో షకీబ్ ఖాన్ హీరో. డాలీవుడ్ మెగాస్టార్ గా అతడికి మంచి పాపులారిటీ ఉంది గనుక సోనాల్ ఇక డాలీవుడ్ లో సెటిలైపోతోందంటూ ప్రచారం సాగింది. దర్ద్ పాన్ ఇండియా కేటగిరీలో విడుదల కావాల్సి ఉంది.

అయితే సోనాల్ ఏ పరిశ్రమకు వెళ్లినా హిందీ పరిశ్రమను వదిలిపెట్టదు. దాని కోసం ప్రయత్నాలు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయి. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ ఈ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో కనిపించింది.

థై స్లిట్ గౌనులో స్టన్నర్ అని నిరూపించింది. టెల్ మి యువర్ ఫేవరెట్ ! పేరుతో సోనాల్ ఈ ఫోటోషూట్ ని షేర్ చేయగా నెట్ లో వైరల్ గా మారాయి. ఈ ఫోటోషూట్ లో సోనాల్ విరహంతో వీగిపోతున్న లలనను తలపించే ఎక్స్ ప్రెషన్స్ ఇచ్చింది. థై స్లిట్ గౌనులో ఒక రకంగా రెచ్చిపోయిందని చెప్పాలి. సోనాల్ జిగిబిగి ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది.



EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com